teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 330 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 19 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభపై కేసీఆర్ సమీక్షా

ఈ మేరకు ఎర్రవెల్లి నివాసంలో సమావేశం
సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు
సభ విజయవంతానికి తగిన సూచనలు జారీ



02



# నగరాన్ని ముంచెత్తిన భారీ వర్షం

## నగరంలో అనేక చోట్ల భారీ ఈదురు గాలులు, ఉరుములు

## దీంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం


శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది. నగరంలో అనేక చోట్ల భారీ ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి పలు చోట్ల చెట్లు నేలకూలి పోయాయి. దీంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లపై ఎక్కడికక్కడ నీరు నిలిచి పోవడంతో భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.



## మే 1న దేశవ్యాప్తంగా శాటిలైట్ ఆధారిత టోల్ కలెక్షన్ సిస్టం

వార్తలపై స్పందించిన కేంద్రం

కేంద్ర రోడ్డు, జాతీయ రహదారుల శాఖ స్పష్టత




న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): మే 1వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా శాటిలైట్ ఆధారిత టోల్ కలెక్షన్ సిస్టంను అమలు చేయనున్నారంటూ వస్తున్న వార్తలపై కేంద్ర రోడ్డు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ

మిగతా 2 లో



# తెలంగాణలో భారీ పెట్టుబడులకు ఒప్పందం

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు
రూ.10,500 కోట్ల పెట్టుబడులు పెట్టనున్న ఎన్‌టీటీ డేటా, నెయిసా



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో భారీ పెట్టుబడులకు ఒప్పందం కుదిరింది. హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకున్నారు. ఎన్‌టీటీ డేటా, నెయిసా సంయుక్తంగా రూ.10,500 కోట్ల పెట్టుబడులు

మిగతా 2 లో

## ప్రధానికి కేటీఆర్ కీలక విజ్ఞప్తి


గచ్చిబౌలి భూముల వ్యవహారంపై చిత్తశుద్ధిని చాటుకోవాలి



.. వివరాలు 2లో

## సంస్కృతిపై ప్రధాని ప్రసంగాల సంకలనం ప్రారంభం

అధ్యక్షత వహించిన రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్




.. వివరాలు 2లో


## యూపీఐ యూజర్లకు కేంద్రం గుడ్ న్యూస్

యూపీఐ చెల్లింపులపై జీఎస్టీ పుకార్లను తోసిపుచ్చిన కేంద్రం




న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): యూపీఐ యూజర్లకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. యూపీఐ చెల్లింపులపై జీఎస్టీ విధిస్తున్నారనే పుకార్లను కేంద్రం కొట్టిపారేసింది. రూ. 2 వేలకు పైగా జరిపే లావాదేవీలపై 18 శాతం జీఎస్టీ విధిస్తున్నట్లు వస్తున్న ప్రచారం పూర్తిగా

మిగతా 2 లో




02

## ఈఏపీసెట్ అభ్యర్థులకు కీలక అప్‌డేట్

ఈ నెల 29 నుంచి వచ్చే మే 4 వరకు ఈఏపీసెట్ పరీక్షలు

## బీజేపీ నేతలపై మండిపడ్డ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్

మతం తప్ప అభివృద్ధి అనే మాటే ఉండదని ఆగ్రహం వ్యక్తం



02



ఇబ్బందులు లేని ఇందిరమ్మ రాజ్యంలో

## భూభారతి చట్టం

బీఆర్ఎస్ హాయంలో చుట్టం.. చట్టం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శలు

ములుగు, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ హాయంలో చుట్టం అనుకున్న చట్టం రైతులకు, పేదలకు శత్రువుగా తయారయిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. కొండనాలుకకు మందు వేస్తే ఉన్ననాలిక ఊడిన చందంగా బీఆర్ఎస్ తీసుకువచ్చిన ధరణితో రైతుల సమస్యలు పెరిగాయన్నారు. అందుకే పేదల కన్నీటిని తుడిచేందుకు భూభారతి తీసుకువచ్చాం. ధరణిని తీసుకువచ్చిన మూడేళ్లలోనే ప్రజలు విసిగివేసారి పోయారని ఇప్పుడు ఆ చట్టం లేకుండా పోయిందన్నారు. రైతులు ఇబ్బందులను తొలగించడమే లక్ష్యంగా ఇందిరమ్మ

## సోనియా గాంధీపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

రూ.2 వేల కోట్ల ప్రభుత్వ సంపదను కాజేసే ప్రయత్నం



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): బీజేపీ కేంద్రమంత్రి బండి సంజయ్ కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. దాదాపు రూ.2 వేల కోట్ల ప్రభుత్వ సంపదను కాజేసే ప్రయత్నం చేసారంటూ

మిగతా 2 లో

## గ్రూప్-1 పరీక్ష రద్దు చేసి, తిరిగి నిర్వహించాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్
ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ



హైదరాబాద్, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): గ్రూప్-1 పరీక్ష రద్దు చేసి, తిరిగి నిర్వహించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

మిగతా 2 లో

# నగరాన్ని ముంచెత్తిన భారీ వర్షం

హైదరాబాద్, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది. నగరంలో అనేక చోట్ల భారీ ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి పలు చోట్ల చెట్లు నేలకూలి పోయాయి. దీంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లపై ఎక్కడికక్కడ నీరు నిలిచి పోవడంతో భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అధికారులు, సిబ్బంది తక్షణమే సహాయక చర్యల్లోకి దిగినప్పటికీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షం నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జీహెచ్ఎంసీ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను తనకు వివరించాలని తెలిపారు.కూలిన చెట్లను వెంటనే తొలగించి, వీలైనంత తొందరగా విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని సూచించారు. ట్రాఫిక్ జాం కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. మరోసారి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజలు అవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటికి రావొద్దని, లోతట్టు ప్రాంతాల వారు జాగ్రత్తగా ఉండాలని మంత్రి ప్రజలను హెచ్చరించారు.





# మే 1న దేశవ్యాప్తంగా శాటిలైట్ ఆధారిత టోల్ కలెక్షన్ సిస్టం

మొదటి పేజీ తరువాయి

శుక్రవారం స్పష్టత ఇచ్చింది. ఇందులో ఎలాంటి నిజం లేదని తెలిపింది. ఏ రోజు నుంచి అమలు చేయాలన్న దానిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని వివరణ ఇచ్చింది. ప్రస్తుతం అమల్లో ఉన్న ఫాస్టాగ్ ఆధారిత టోల్ వసూలు వ్యవస్థ స్థానే శాటిలైట్ టోల్ విధానాన్ని మే 1 నుంచి అమలు చేయనున్నారంటూ కొన్ని మీడియా సంస్థలు వార్తలు ప్రచురించాయి. జీఎన్ఎస్-ఎస్ బేస్డ్ సిస్టంను ఏప్రిల్ నెలాఖరు కల్లా అమల్లోకి వస్తుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ఇటీవల ధ్రువీకరించారు. అయితే కొన్ని జాప్యాల కారణంగా ఏప్రిల్ 1 నుంచి అమలు కావచ్చనే ప్రచారం జరిగింది. తాజాగా మే 1 నుంచి అమలు కావచ్చనే ప్రచారం జరిగడంతో దానిపై కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ శుక్రవారం స్పష్టత ఇచ్చింది.

మంత్రిత్వ శాఖ తాజా వివరణ ప్రకారం, ఫీజు వసూలుకు టోల్ ప్లాజాల వద్ద వాహనాలను ఆపే అవసరం ఉండదు. ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ఏఎన్‌పీఆర్) విధానాన్ని తొలుత ఎంపిక చేసిన టోల్‌ప్లాజాల వద్ద అమరుస్తారు. ఇందులో ఏఎన్‌పీఆర్‌తో పాటు ఫాస్టాగ్ కలగలిపి సేవలందిస్తారు. ఏఎన్‌పీఆర్ కెమెరాలు వాహనం నంబర్ ప్లేట్లను గుర్తిస్తే, వాహనాలు ఆగకుండానే ఫాస్టాగ్ రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ ద్వారా టోల్ వసూలు చేస్తారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఇ-నోటీసులు జారీ చేయడమే కాకుండా ఫాస్టాగ్ రద్దు, పెనాల్టీలు విధిస్తారు.

# ఇబ్బందులు లేని "ఇందిరమ్మ రాజ్యంలో" భూభారతి చట్టం



మొదటి పేజీ తరువాయి

రాజ్యంలో భూభారతి 2025 చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. వందేళ్లకు ఉపయోగపడేలా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ లో భూభారతి రెవెన్యూ సదస్సును ప్రారంభించిన పొంగులేటీ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం పేరు చెబితే కొంత మంది గుండెల్లో రైళ్లు పరిగేత్తుతాయన్నారు. ప్రజలు రెండు సార్లు చెంపచెల్లుమనిపించినా బీఆర్ఎస్ నేతలు తాము ధరణి ద్వారా ఏం తప్పులు చేశామో గ్రహించలేకపోతున్నారని, ధరణిని బంగాళాఖాతంలో విసిరేస్తామని కాంగ్రెస్ పార్టీ చెబితే దాన్ని నమ్మిన ప్రజలు, రైతులు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని అయినా ఆనాటి పాలకులు, ఈనాటి ప్రతిపక్ష నాయకులకు ఇంకా జ్ఞానోదయం కాలేదని విమర్శించారు. భూభారతి బిల్లును తీసుకువస్తున్నసమయంలో అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యులు వీధుల్లో రౌడీల్లా వ్యవహరించారని దుయ్యబట్టారు.

## ఏనాడైనా రెవెనన్యూ సదస్సులు నిర్వహించారా?

2020 లో చట్టం చేశాక బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడైనా ఇలాంటి రెవెన్యూ సదస్సు నిర్వహించారా? అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఉంటే ప్రజల బాధలు మీకు తెలిసేవన్నారు. కనీసం ప్రజల బాధలు తెలుసుకునేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించని మీరు ప్రతిపక్షంలో ఉన్నాం కదా అని ఏది పడితే అది మాట్లాడితే చెల్లుతుందనుకుంటే ప్రజలు ఎప్పటికీ క్షమించరన్నారు. సాధాబైనామా పెట్టుకోమని చెప్పి చట్టంలో మాత్రం సాధాబైనామా అంశాన్ని ఎత్తేసి నిరుపేద రైతులను మభ్యపెట్టారు. భూ సమస్యలకు సంబంధించి 9.24 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుల్లోని న్యాయమైన ప్రతి దాన్ని చిత్తశుద్ధితో పరిష్కరించేవిధంగా ఈ కొత్త భూభారతి చట్టంలో అవకాశం కల్పించామన్నారు. ఎవరైతే పొజిషన్ లో ఉన్నారో వారికే పట్టాపాసుబుక్కు ఇస్తామన్నారు. ఇకపై పేదలెవరూ చెప్పులు అరిగేవరకు ఆఫీసుల చుట్టూ అధికారుల చుట్టూ తిరగాల్సిన పని లేదని ఏ మహిళ తన మంగళసూత్రాలు అమ్మి కోర్టులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మీ గ్రామానికే రెవెన్యూ అధికారులు వచ్చి మీ భూసమస్యలు పరిష్కరించేలా కొత్త చట్టం తీసుకువచ్చామన్నారు. మీ సమస్యలకు శాశ్వత పరిష్కారిస్తారన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం తెచ్చినట్లుగా నాలుగు గోడల మధ్య కూర్చుని భూభారతి చట్టాన్ని తీసుకురాలేదని ప్రజలతో చర్చించి తీసుకువచ్చామన్నారు. ఈ చట్టం సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అధికారుల కోసమో కాదు. ప్రజల కోసం తీసుకుచ్చిన చట్టం అన్నారు.

## మరో 15 రోజుల్లో రెవెన్యూ అధికారులు:

కేసీఆర్ ధరణిలో పార్ట్-బి తీసుకువచ్చారు. దీని కింద 18 లక్షల ఎకరాలు భూములు ఉన్నాయి. తనను ఎవరైతే కలుస్తారో వారి భూములను పార్ట్-బి నుంచి తీశారని ఆరోపించారు. కానీ భూభారతి చట్టం ద్వారా పార్ట్-బి సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు. తాము చెప్పిన వారికి భూమి బదలాయించలేదనే ఓ వీఆర్వోపై కోపంతో అర్ధరాత్రి కేసీఆర్ 23 వేల మంది వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేసి వారిని నడిరోడ్డుపై వదిలేశారన్నారు. గ్రామాల్లో ఉండే ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఓ అధికారి ఉండాలనే ఆనాడి దొరకు కనీస ఇంగిత జ్ఞానం కూడా లేకుండా పోయిందన్నారు. కానీ ఇప్పుడు ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదవారికి రెవెన్యూ సమస్య వస్తే అండగా ఉండి వారి భూసమస్యను పరిష్కరించేదుకు రాష్ట్రంలో 10,954 గ్రామస్థాయి రెవెన్యూ ఆఫీసర్ పోస్టులను నియమించాలని నిర్ణయించామన్నారు. మరో 10-15 రోజుల్లో మీ గ్రామాలకు రెవెన్యూ అధికారులు రాబోతున్నారని చెప్పారు. గతంలో తన సొంత భూమి మరొకరి పేరుతో నమోదు అయితే ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి. కానీ మేము తెచ్చిన చట్టం ప్రకారం అధికారులు ఎవరైనా తప్పు చేస్తే పై అధికారికి దరఖాస్తు చేసుకునేలా అవకాశం కల్పిస్తున్నామని కలెక్టర్లు తప్పు చేస్తే ట్రిబ్యునల్ ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అబాదీ భూముల్లో ఇళ్లు కట్టుకున్నప్పటికీ వాటికి ఎలాంటి డాక్యుమెంట్లు లేవని వాటికి ఈ భూభారతి చట్టంలో పరిష్కారం చూపిస్తామన్నారు. అర్హులైన 6 వేల మంది సర్వేయర్లకు లైసెన్స్ ఇచ్చి క్షేత్రస్థాయికి పంపబోతున్నామని చెప్పారు.

# ఈఏపీసెట్ అభ్యర్థులకు కీలక అప్‌డేట్

హైదరాబాద్, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఈఏపీసెట్ అభ్యర్థులకు కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ నెల 4వ తేదీతో దరఖాస్తు గడువు ముగిసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షకు 2,19,420 మంది, అగ్రికల్చర్ ఫార్మా ప్రవేశ పరీక్షకు 86,101 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. అర్హత గల అభ్యర్థులకు ఈ ఎంట్రన్స్ ద్వారా ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఇదిలా ఉంటే తాజాగా ఈఏపీసెట్ నుంచి కీలక ప్రకటన వెలువడింది. ఈ నెల 29 నుంచి వచ్చే నెల(మే) 4 వరకు తెలంగాణ ఈఏపీసెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉన్నత విద్యా మండలి అధికారులు కీలక సూచనలు జారీ చేశారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు.

## EAPCET ముఖ్యమైన తేదీలు

ఈ నెల 22 నుంచి ఇంజినీరంగ్ విభాగం హాల్‌టికెట్లు విడుదల అవుతాయి.

ఈ నెల(ఏప్రిల్) 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్ష జరుగుతుంది.

మే 2 నుంచి 4 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు జరుగుతాయి. అయితే ఈ పరీక్షలు రోజూ రెండు సెషన్లలో నిర్వహిస్తారు. మొదటి సెషన్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతాయి. రాష్ట్ర వ్యాప్తంగా 16 ప్రాంతాల్లో 124 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. పూర్తి వివరాల కోసం అధికారిక https://eapcet.tgche.ac.in/ వెబ్‌సైట్‌ను సందర్శించండి.

# తెలంగాణలో భారీ పెట్టుబడులకు ఒప్పందం

మొదటి పేజీ తరువాయి




పెట్టనున్నాయి. హైదరాబాద్‌లో నిర్మించబోయే 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్ 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదు-పాయాలను సమకూర్చనుంది. దేశంలో తెలంగాణను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్ నిర్వహిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంబిస్తారు. ఈ ప్రాజెక్ట్‌ను అత్యున్నత ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదం చేస్తుంది. ఈ భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని సీఎం రేవంత్ అన్నారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తుందన్నారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఎడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ, టిల్‌మన్ హెల్డింగ్స్, సీటీఆర్ఎల్ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్ గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిందన్నారు. కాగా, టోక్యోలో ప్రధాన కార్యాలయం కలిగిన ఎన్‌టీటీ డేటా, ఐటీ సేవలు, డేటా సెంటర్లు, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో పేరొందిన కంపెనీ. 50 కంటే ఎక్కువ దేశాల్లో 193,000 మంది ఉద్యోగులతో, ప్రపంచంలోని టాప్ 3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఈ కంపెనీ ఒకటి. పబ్లిక్ సర్వీసెస్, బీఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, టెలికాం వంటి రంగాలకు ఈ సంస్థ సేవలు అందిస్తోంది. నెయిసా నెట్ వర్క్ ఏఐ-ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ, నిర్దిష్ట ఏఐ కంప్యూటర్ సొల్యూషన్స్ అందించటంపై ఈ కంపెనీ దృష్టి సారిస్తుంది.

# సోనియా గాంధీపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

హాట్ కామెంట్స్ చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ దేశ సంపదను దోచుకునేందుకు సిద్ధం అయిందన్నారు. ఈ కేసు బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటిది కాదని, 2011లో యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే సీబీఐ దర్యాప్తు మొదలైందని గుర్తు చేశారు. ఆ సమయంలోనే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఈ కేసులో బెయిల్ పొందారని తెలిపారు. ఈ కేసుతో బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ దేశ చట్టాలు సోనియాకు, రాహుల్ కు వర్తించవా అని ఆయన ప్రశ్నించారు. తప్పు చేసిన వారు బయట స్వేచ్ఛగా తిరుగుతున్నారని న్యాయస్థానాలపై ప్రజలకు నమ్మకం ఉండటం లేదని వెల్లడించారు. ఇటీవల నేషనల్ హెరాల్డ్ కేసుపై కాంగ్రెస్ నేతలు ధర్నా నిర్వహించిన సనాటి తెలిసిందే. ఈ ధర్నాపై బండి సంజయ్ స్పందిస్తూ పై విధంగా వ్యాఖ్యలు చేశారు.



# గ్రూప్-1 పరీక్ష రద్దు చేసి, తిరిగి నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి



బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా గ్రూప్-1 నిర్వహించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగుల జీవితాలు అగాధంలోకి నెట్టివేయబడ్డాయని ఆరోపించారు. ఉద్యోగ నియామకాల్లో పారదర్శకం లేమి తేటతెల్లమైందని, ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత, జవాబుదారీ లోపించిందని మండిపడ్డారు. యువత జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడడం ఆక్షేపనీయమని, గ్రూప్ -1 పరీక్ష నిర్వహించిన తీరు, ఫలితాల వెల్లడిపై అభ్యర్థుల్లో అనేక సందేహాలు నెలకొంటున్నాయని తెలిపారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్‌టికెట్ నెంబర్ల కేటాయింపుతో గందరగోళం నెలకొన్నదని, 21,075 మంది మెయిన్స్ పరీక్షలకు హాజరయ్యారని టీజీపీఎస్సీ ప్రకటించగా ఫలితాలు ప్రకటించే సరికి ఆ అభ్యర్థుల సంఖ్య 21,085 మందికి చేరిందని, ఈ పది మంది అభ్యర్థుల సంఖ్య ఎలా పెరిగింది? అని లేఖ ద్వారా ప్రశ్నించారు. అంతేగాక బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేసినా కూడా అభ్యర్థుల హాజరు విషయంలో ఎందుకు వ్యత్యాసాలు ఏర్పడ్డాయని, సదరు అభ్యర్థులు నిజంగానే మెయిన్స్ పరీక్షలకు అప్పియర్ అయ్యారా? లేదంటే తర్వాత వారిని తెచ్చి చేర్చారా? అనే సందేహం మిగతా అభ్యర్థుల్లో నెలకొన్నదని పేర్కొన్నారు. జవాబు పత్రాల మూల్యాంకనంపైనా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయని, దేశంలోని ప్రముఖ యూనివర్సిటీల ప్రొఫెసర్లతో వ్యాల్యుయేషన్ చేయిస్తామని తొలుత టీజీపీఎస్సీ ప్రకటించింది. కానీ రిటైర్డ్ ప్రొఫెసర్లతో మూల్యాంకనం చేయించడంపైనా అభ్యర్థుల్లో అనుమనాలున్నాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 45 సెంటర్లలో పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించిన టీజీపీఎస్సీ తర్వాత ఒక సెంటర్‌ను పెంచిందని, కేవలం రెండు పరీక్ష కేంద్రాల్లో మెయిన్స్ పరీక్షలకు హాజరైన రెండు కోచింగ్ సెంటర్లకు చెందిన 71 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు అర్హత సాధించడం వెనుక ఏదో జరిగి ఉందని అభ్యర్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆ రెండు పరీక్ష కేంద్రాల్లో 71 మంది ఉద్యోగాలకు ఎంపికైనది నిజమేనని టీజీపీఎస్సీ కూడా అంగీకరించిందని, అభ్యర్థులు వ్యక్తం చేస్తున్న ఆందోళన ధర్మబద్ధమని హైకోర్టు కూడా గుర్తించి నియామకాల ప్రక్రియకు బ్రేకులు వేసిందని వివరించారు. ఇక "నీళ్లు- నిధులు- నియామకాలు" తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యమనే విషయాన్ని ప్రభుత్వ పెద్దలు గుర్తించాలని కవిత సూచించారు.

# యూపీఐ యూజర్లకు కేంద్రం గుడ్ న్యూస్

మొదటి పేజీ తరువాయి

అవాస్తవమని ప్రకటించింది. అవన్నీ నిరాధారమైనవని ప్రస్తుతానికి అలాంటి ఆలోచనలు ఏవీ లేవని తెలిపింది. రూ. 2,000 కంటే ఎక్కువ యూపీఐ లావాదేవీలపై జీఎస్టీ విధించాలని ప్రభుత్వం పరిశీలిస్తోందనే వాదనలు పూర్తిగా అబద్ధం, తప్పుదారి పట్టించేవి. ఎటువంటి ఆధారం లేనివి. ప్రస్తుతం ప్రభుత్వం ముందు అలాంటి ప్రతిపాదన లేదు అని స్పష్టం చేసింది.యూపీఐ ద్వారా డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని పేర్కొంది.

# ప్రధానికి కేటీఆర్ కీలక విజ్ఞప్తి

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): ప్రధాని నరేంద్రమోదీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక విజ్ఞప్తి చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రధానిగా పర్యావరణంపై చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన సమయమిదన్నారు. కంచ గచ్చిబౌలి భూముల ఆర్థిక అక్రమాలపై విచారణ చేపట్టాలి. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలి. దీనిపై ప్రధాని వ్యాఖ్యలకే పరిమితం కాకుండా చర్యలు తీసుకోవాలి. కంచ గచ్చిబౌలి అంశం వందల ఎకరాల పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రూ.10వేల కోట్ల ఆర్థిక మోసం. దీనిపై ఇప్పటికే దర్యాప్తు సంస్థలకు ఆధారాలతో సహా తెలిపాం. ఆర్థిక అవకతవకల అంశాన్ని కేంద్ర సాధికార కమిటీ నిర్ధరించింది. స్వతంత్ర విచారణ చేయాలని సూచించింది. దీనిపై వెంటనే కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలి అని కేటీఆర్ కోరారు. ఇటీవల హర్యానాలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ కంచ గచ్చిబౌలి భూములపై కీలక వ్యాఖ్యలు చేశారు. అడవులపై బుల్డోజర్లు పంపడంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బిజీగా ఉందని విమర్శించారు. ప్రకృతి నాశనం, వన్యప్రాణులకు హాని ఇదే కాంగ్రెస్ పాలనని వ్యాఖ్యానించారు. అటవీ సంపదను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలను సైతం కాంగ్రెస్ మర్చిపోయిందని మోదీ ఎద్దేవా చేశారు.

# సంస్కృతిపై ప్రధాని ప్రసంగాల సంకలనం ప్రారంభం

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వివిధ సందర్భాలలో చేసిన ప్రసంగాల సంకలనం అయిన 'సంస్కృతి కా పాంచ్వ అధ్యాయ్' అనే పుస్తకాన్ని శుక్రవారం న్యూఢిల్లీలో ఆవిష్కరించారు. జునా అఖారా అధిపతి ఆచార్య మహామండలేశ్వర్ స్వామి అవధేశానంద గిరి ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, దేశ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలు మరియు సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో ప్రధానమంత్రి మోడీ కృషిని ప్రశంసించారు. ప్రధానమంత్రి ప్రసంగాల నుండి కీలకమైన సారాంశాలను గుర్తుచేసుకుంటూ, ఈ పుస్తకం శ్రీ మోడీ సాంస్కృతిక పరిరక్షణ పట్ల నిబద్ధతను మరియు భారతదేశ అనాది సంప్రదాయాలను నిలబెట్టాలనే ఆయన దృక్పథాన్ని ప్రతిబింబించే క్యూరేటెడ్ సేకరణగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

# బీజేపీ నేతలపై మండిపడ్డ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): బీజేపీ నేతలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. శుక్రవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించిన మహేష్ కుమార్ గౌడ్. బీజేపీ నాయకులకు మతం తప్ప అభివృద్ధి అనే మాటే ఉండదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకెంతకాలం రజాకార్ల ముచ్చట్లు చెప్పుకుంటూ పబ్బం గడుపుతారని ప్రశ్నించారు. బీజేపీ పాలిస్తున్న ఏ ఒక్క రాష్ట్రంలో అయినా సన్నబియ్యం ఇస్తున్నారా అని నిలదీశారు. తెలంగాణ బీజేపీ నేతలకు రాష్ట్రానికి నిధులు తీసుకురావలనే సోయి ఉండదు కానీ, కుల మతాల పేరుతో రాజకీయాలు చేయడం బాగా వచ్చని ఎద్దేవా చేశారు. దేశంలో అన్ని నగరాల్లో మెట్రో విస్తరిస్తుంటే మన రాష్ట్రంలో మెట్రోను విస్తరించడంలో అట్టడుక్కు పడిపోయామని దమ్ముంటే మెట్రో విస్తరణకు అనుమతులు తీసుకు రావాలని వారికి సవాల్ విసిరారు. రాష్ట్రం బాగు పడటం బీజేపీ నాయకులు అస్సలు ఇష్టం లేనట్టుందని అందుకే ప్రతీ పనికి అడ్డం పడుతున్నారని మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభపై కేసీఆర్ సమీక్షా



హైదరాబాద్, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న పార్టీ (25 వసంతాలు) రజతోత్సవ సభను ఘనంగా నిర్వహించాలని పార్టీ భావిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణకు సంబంధించిన తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత, ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు, పార్టీ మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు. వారిలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ విప్ వినయ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, ఒడితెల సతీష్ కుమార్, పార్టీ మహిళా నేతలు మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, టీఎస్‌పీఎస్సీ మాజీ మెంబర్ సుమిత్రా తనోబా, గిడ్డంగుల శాఖ మాజీ చైర్ పర్సన్ రజినీ సాయిచంద్, నవీన్ ఆచారి, పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాదరి బాలమల్లు, కల్వకుంట్ల వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## 42% బీసీ రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత వచ్చిన తర్వాతనే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలి

**బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ డిమాండ్.**



దేవరకద్ర ప్రతినిధి,ఏప్రిల్18(తీన్మార్ న్యూస్) : 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు సంబంధించి చట్టబద్ధత వచ్చిన తర్వాతనే ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి భర్తీ చేయాలని,అప్పుడే బీసీ విద్యార్థులకు మేలు జరుగుతుందని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం శ్రీనివాససాగర్ డిమాండ్ చేశాడు. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణపూర్తయింది కాబట్టి ఇక ఉద్యోగ నోటిఫికేషన్లకు తెర లేపడం జరిగిందని,ఈ నెలాఖరులోగా అన్ని రకాల ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదలవుతాయని ప్రభుత్వ వర్గాలు తెలియజేస్తున్నారని ఆయన అన్నారు.ఎస్సీ వర్గీకరణ పూర్తి చేయడం జరిగింది కానీ ఇటీవల బీసీ వర్గాలకు కేటాయించిన 42 శాతం రిజర్వేషన్ సంగతి ఏంటి? కేంద్ర ప్రభుత్వం నుంచి గాని రాష్ట్రపతి నుండి గాని ఇంతవరకు ఎలాంటి సానుకూలత రాలేదని,బీసీల పట్ల బీసీ నిరుద్యోగుల పట్ల ఇంత వివక్షత ఎందుకు చూపుతున్నారో అర్థం కావడం లేదన్నారు.గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రపతి ఉత్తర్వులుఆలస్యమవుతున్నాయని,జి.ఓ.ఎమ్మెస్ .33 తేదీ 30.09.2022 తెచ్చిన విషయం తెలిసిందే అని దీని ద్వారా ఎస్టీ రిజర్వేషన్ ను 6% నుండి 10% కు పెంచారు.దీంతో అప్పుడు ఎస్సీ,ఎస్టీ,బీసీ సామాజిక రిజర్వేషన్లు 50% నుండి 54% చేరాయి. గతంలో ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు 50% కోటాకు మించి ఉందని కొందరు కోర్టులను ఆశ్రయించారు కూడా కానీ అది ఇంతవరకు ఏమి తేలలేదని కోరారు.అదే జీవో మీద ఇప్పటికే తెలంగాణలో అనేక ఉద్యోగాలు భర్తీ కూడా అయ్యాయి అని శ్రీనివాస్ సాగర్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చిన బిల్లులు గవర్నర్ ఆమోదానికి గాని,రాష్ట్రపతి ఆమోదానికి గాని పంపిస్తే మూడు నెలల్లో ఎలాంటి సంకేతాలు రాకపోతే అవి అమలు అవుతాయని,ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ తీర్పు మేరకు ఇటీవల తమిళనాడు ప్రభుత్వం గవర్నర్ ఆమోదం లేకుండానే 10 బిల్లులకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిందనీ ఆయన గుర్తు చేశారు.ఈ పరిస్థితులలో ఎస్సీ వర్గీకరణ పూర్తయింది ఇక రిజర్వేషన్ల సమస్య పూర్తయింది అన్నట్లుగా ప్రభుత్వం భావించి కొత్త ఉద్యోగం నోటిఫికేషన్లు విడుదల చేయడానికి సిద్ధమవుతుంది.బీసీలకు పెంచిన రిజర్వేషన్ 42% కు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని బీసీ సంఘాలు నిరుద్యోగులు కోరుతున్నారు లేని పక్షంలో బీసీ విద్యార్థులు,నిరుద్యోగులతో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలకు సిద్ధమవుతామన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతో పసిపాప మృతి

**బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగ జ్యోతి**




ములుగు, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): ములుగు మండలంలోని బండారుపల్లి గ్రామానికి చెందిన బిల్లా రవళి పురిటి నొప్పులతో నిన్న సాయంత్రం ములుగు ప్రభుత్వ ఆస్పత్రికి రాగా వైద్యురాలు డెలివరీ చేస్తామని చెప్పి, మరో వైద్యురాలు నార్మల్ డెలివరీ ట్రై చేస్తున్నామని చెప్పిగా శుక్రవారం తెల్లవారుజామున డెలివరీ చేయగా పసిపాప మృతి చెందింది. కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో పసిపాప మృతి దేహాన్ని చూసి బాధ్యులైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బడే నాగజ్యోతి అన్నారు. బాధ్యత కుటుంబానికి ఓదార్పు వారికి మనోధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయంలో ఉగాది నూతన డైరీ ఆవిష్కరణ



వెంకటాపూర్, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): శుక్రవారం ములుగు జిల్లాలోని యునెస్కో గుర్తింపు పొందిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వారసత్వ సంపద కాకతీయుల కాలంనాటి పాలంపేట రామప్ప దేవాలయంలో రామలింగేశ్వరుడు కొలువైన ఈ దేవాలయంలో అర్చక ఉద్యోగ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కోమాల్లపల్లి హరీష్ శర్మ, మోహనపుమఠం ఉమాశంకర్ దేవాలయ సిబ్బందితో కలిసి తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ ఉగాది టూ ఉగాది నూతన డైరీని ఆవిష్కరించడం జరిగింది. ఈ రామప్ప దేవాలయం కేంద్ర పురావస్తు శాఖ ఆధీనంలో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) దేవాలయం ముందు భాగంలో టూరిజం శాఖతో కలిపి అభివృద్ధికి పెద్దపీతం వేస్తున్నారని ఉపేందర్ శర్మ పేర్కొన్నారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్రంలోని దేవాలయ అభివృద్ధి ప్రాచీన దేవాలయాల అభివృద్ధి కొరకు నిరంతరం వాటి అభివృద్ధికి దోహద పడుతూ నిధులు కేటాయిస్తూ ముందుకు సాగుతున్నారని అర్చక ఉద్యోగులు ధూపదీప నైవేద్య అర్చకుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి జేఏసీ పక్షాన వినత పత్రం ఇవ్వడం జరిగిందని త్వరలోనే ముఖ్యమంత్రి గారు స్వయంగా తన సదస్సు ఏర్పాటు చేస్తానని అర్చక ఉద్యోగులకు హామీ ఇచ్చారు.

## 11కేవీ లైన్ వైర్ లను షిఫ్టింగ్ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంఎల్ఏ రేవూరి



ఆత్మకూరు, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): శుక్రవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుల్లా గ్రామంలో ఇండ్లపై నుండి వెళ్తున్న కరెంట్ 11కేవీ లైన్ వైర్ లను షిఫ్టింగ్ చేసే కార్యక్రమాన్ని అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం విద్యుత్ అధికారులతో కలిసి నూతన కరెంటు స్తంభాలను జనావాసాలకు దూరంగా నాటించారు. ఈ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఎస్డిఎఫ్ నిధులనుండి 1కోటి 41 లక్షల 98 వేలు నిధులు వెచ్చించామని అన్నారు.నీరుకుల్ల గ్రామంలో అర్షం కుమారస్వామి గారి అన్నదాత ఫర్టిలైజర్ షాప్ వర్షానికి నీలమట్టం కాగా వారి షాప్ ను ఎమ్మెల్యే పరిశీలించి, ప్రభుత్వం నుండి అందాల్సిన ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. అనంతరం నీరుకుల్ల క్రాస్ రోడ్ వద్ద గల ప్రభుత్వ భూములను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారికి 100 గజాల ఇంటి స్థలాన్ని పంపిణీ చేసి, ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దబోతున్నామని తెలిపారు.

# పేదవాడి కన్నీటిని తుడవటానికే భూ భారతి చట్టం





**పార్ట్- బిలో 7లక్షలు ఎకరాలకు పరిష్కారం చూపిస్తాం**

**అబాదీ ఇళ్లకు కూడా డాక్యుమెంట్లు**

**త్వరలో భూభారతి టోల్‌ఫ్రీ నెంబర్**

**గిరిజన ప్రాంత సమస్యలపై కమిటీ ఏర్పాటు**

**ప్రభుత్వం ఒక చట్టం రూపొందిస్తే పేదవాడికి చుట్టంలాగా ఉండాలి**

**ఈ చట్టం ద్వారా ప్రతి ఒక్కరైతుకు న్యాయం జరుగుతుంది**

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ములుగు జిల్లా, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): గత ప్రభుత్వం కుట్ర పూరితంగా పార్ట్ -బిలో పెట్టిన 18 లక్షల ఎకరాలలో ఆరు నుంచి ఏడు లక్షల వరకు వ్యవసాయ భూములు ఉన్నాయని ఈ భూములకు ఈ భూభారతి చట్టంతో పరిష్కారం చూపిస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ రామకృష్ణ రావు, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట శాసన సభ్యులు నాగరాజు, ప్రిన్సిపాల్ సెక్రటరీ సి సిఎల్ ఏ రెవిన్యూ బుద్ధ ప్రకాష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో భూభారతి పైలెట్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదల కన్నీటిని తీర్చేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం అన్నారు. ఎన్నికలకు ముందు ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని మేము ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించి ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారు.ఇందిరమ్మ రాజ్యంలో భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యంగా పనిచేస్తాం అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రైతులకు సేవలు అందిస్తాం అన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే చెప్పులు అరిగేలా అధికారుల చుట్టూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగారని ఇప్పుడు ఇంకా ఆ అవసరం రైతులకు లేదని అధికారులే రైతుల వద్దకు వచ్చి వారి భూ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిపై గత పాలకులు ఏనాడు కూడా రెవెన్యూ సదస్సు పెట్టలేదని ఒకవేళ రెవెన్యూ సదస్సులు పెట్టి ఉంటే ఆనాడే ఆ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడేవారని, గత పాలకులు చేసిన తప్పులను ఇప్పటికీ గ్రహించడం లేదని వారికి జ్ఞానోదయం కావడం లేదన్నారు. గతంలో 2020- ధరణి చట్టాన్ని తీసుకువస్తే మేం దానిని బంగాళాఖాతంలోకి విసిరేసి సామాన్య ప్రజల కోసం 2025- భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు డాక్యుమెంట్లు లేని అబాదీ ఇల్లు అని పిలుచుకునే నివాసగృహాలకు డాక్యుమెంట్లు ఇచ్చే దిశగా చర్యలు చేపడుతున్నాం అన్నారు. భూ భారతి సమస్యల పరిష్కారానికి గాను తమ కార్యాలయం, సిసిఎల్ఏ కార్యాలయంను అనుసంధానించే టోల్ ఫ్రీ నెంబరును త్వరలో ప్రజలకు తెలియజేస్తాం అని తెలిపారు. గిరిజన, గిరిజనేతరులు ఉండే ప్రాంతంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఒక కమిటీని నియమిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. 2020 ధరణి చట్టంలో సాదా బైనమ అనే అంశాన్ని గత ప్రభుత్వం తొలగించిందనీ అన్నారు. గతంలో రైతులు సాదా బైనామ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న 9 లక్షల 24 వేల దరఖాస్తులలో సక్రమంగా ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ చట్టం ద్వారా భూమిపై ఎవరైతే కాస్తు లో ఉంటారో వారికే పాస్ బుక్ ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు. గ్రామాలకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలను పరిష్కరిస్తారని భరోసా కల్పించారు. ధరణి పార్ట్ బిలో ఉన్న ఆరు నుంచి ఆరున్నర లక్షల ఎకరాల పేదవారి భూములకు భూభారతి 2025 చట్టం ద్వారా పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. నాయకుల స్వార్థం కోసం గాని, వారి ప్రయోజనాల కోసం చేసే చట్టం కాదు కేవలం పేద ప్రజల ప్రయోజనాల కోసం చేసిన చట్టమే భూభారతి చట్టం అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుంది అన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందనీ, పేదవాడి చిరకాల కోరిక ఇందిరమ్మ ఇల్లు అని, కుల, మత, వర్ణ, వర్గ, ప్రాంత, పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందరికీ అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాబినెట్ మంత్రులు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు స్వయంగా పేదవాడి కష్టాన్ని వారి సమస్యలను తెలుసుకోని

వాటి పరిష్కారం చూపాలన్నారు. రైతులు తొందరపడి భూభారతి చట్టం ద్వారా తమకు న్యాయం జరగలేదని ఎవరూ కూడా అపోహలకు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని అన్నారు. రైతులకు భూభారతి చట్టం అమలు విషయంలో ఏమైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ భూభారతి చట్టంతో రైతులందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రైతులందరికీ తల్లి లాంటి భూభారతి చట్టాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. రైతులు ఎవరు మధ్యవర్తులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని పేర్కొన్నారు. చట్టాల అమలులో అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అవినీతి రహితంగా కొనసాగించాలని సూచించారు. తప్పులు చేసే అధికారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ తల్లికి బిడ్డకు ఎలాంటి సంబంధం భూమికి రైతుకు అలాంటి సంబంధం. రైతుల సమస్యలను పరిష్కరించడానికి భూ భారతి చట్టం. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. పేదల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, తల్లి బిడ్డకు ఎలాంటి సంబంధం ఉంటుందో అదే తరహాలో భూమికి రైతుకు సంబంధం ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు. గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చి రైతులు ఆత్మహత్యలకు కారకులు అయ్యారని, నేడు రైతుల భూ సమస్యను పరిష్కరించడానికి సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. కాస్తూలో ఉన్న నిజమైన రైతులకు భూమి హక్కు పత్రాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు పోతున్నదని, భూమి రైతుకు ఆదాయం బలమని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రైతులు పండించిన సన్నబడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడమే కాకుండా పండించిన సన్న వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసి బియ్యం రూపంలో తిరిగి ప్రజలకే ఉచితంగా అందిస్తున్నదని అన్నారు. ధరణి పేరుతో గత పాలకులు రైతులను దగా చేశారని, అధికారులను బెదిరించి గత ప్రభుత్వ నాయకులు అక్రమంగా వందల ఎకరాల భూములు వారి పేరు మీద నమోదు చేసుకొని కోట్లాది రూపాయల రైతుబంధు దిగమింగారిని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా ఆక్రమించుకున్న భూములతో పాటు ప్రభుత్వ భూములను కాపాడేందుకే ప్రభుత్వం నూతన చట్టాన్ని తెచ్చిందని, నూతన చట్టాన్ని అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని సూచించారు. ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ అప్పులు తీర్చుతూ సంక్షేమ ఫలాలను అందిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 59 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నదని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేయడానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలు గుర్తించాలని కోరారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు మాట్లాడుతూ భూభారతి చట్టంతో రాష్ట్రమంతటా పండగ వాతావరణం మొదలైందని అన్నారు. ఈ చట్టంపై అవగాహన కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో అవగాహన కార్యక్రమాలు,

జిల్లా కలెక్టర్ లు స్వయంగా ప్రతి రైతుతో మాట్లాడుతూ చట్టంపై అవగాహన పెంచుతూ రైతుల భూ సమస్యలను తెలుసుకుంటున్నారని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఏ భూమి పై కాస్తు లో ఉన్నారో, వారి ఆధీనంలో ఉన్న భూమిపై హక్కు ఎలా కల్పించాలో ఈ చట్టం వివరంగా ఉందని స్పష్టం చేశారు. మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల కళ్ళలో ఆనందం నింపాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు.

ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు వాగ్దానంలో అన్నింటిని అమలు చేస్తున్నామని, ఇచ్చిన వాగ్దానాలు కాకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యంతో నిరుపేదలు కడుపునిండా తిండి తింటున్నారని హర్షం వ్యక్తం చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఎన్ ఆర్ నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు ధరణి పేరుతో రైతులను దగా చేశారని, గత పది సంవత్సరాలుగా రైతులకు భూములపై హక్కులను కల్పించడంలో విఫలమయ్యారని అన్నారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న వీఆర్వోలను అన్యాయంగా తొలగించి ఆవేదనకు

గురి చేశారు అని, దున్నేవాడికే భూమి హక్కులు ఇవ్వాలని ఉద్దేశంతో భూభారతి పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. తీసుకువచ్చిన నూతన చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల పాపం తగిలే గత ప్రభుత్వం ఓటమి పాలైందని అన్నారు. జిల్లాలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు రైతులను ఎవరికి ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కోసం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. 2025 భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి కలిగి ఉండాలని సూచించారు. నూతన చట్టంలో 14 రకాల వెసులుబాటు పొందుపరచడం జరిగిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను స్థానిక రెవెన్యూ , ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించే అవకాశం ఉన్నందున ఈ చట్టంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మ్యూటేషన్ ద్వారా వచ్చే సమస్యలను పరిష్కరించడం కోసం స్థానిక రెవెన్యూ అధికారులు దరఖాస్తు చేసుకున్న గ్రామాన్ని సందర్శించి వివరాలను పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి సర్వే నెంబర్, సరిహద్దులు, పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భూధార్ నెంబర్ ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు. ఈ చట్టంతో ప్రతి సమస్యకు పరిష్కారం చేయడానికి అధికారాలు చట్టబద్ధంగా స్థానిక తహసిల్దార్, ఆర్డీవో , జిల్లా కలెక్టర్ అధికారులకు ఇవ్వడం జరిగిందని అన్నారు. భూభారతి చట్టం అమలులో జిల్లా యంత్రాంగం కలెక్టర్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో శ్రద్ధ గా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం కోసం రైతులు ఎవరూ కూడా మధ్యవర్తులతో దళారులతో మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమములో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, రెవిన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి కిరణ్ ప్రకాష్, ఆర్ డి ఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సా%శీ%స్కృతిక కళాకారులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతిపై హర్షం వ్యక్తం చేసిన రైతులు

వెంకటాపూర్, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలానికి చెందిన రైతు మొగిలి మాట్లాడుతూ గతంలోని పాలకులు ఏర్పాటు చేసిన ధరణితో అనేక ఇబ్బందులకు గురయ్యామని, తమభూమి తమ పేరు మీదికి మార్చుకోవడానికి చెప్పులు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో తమ ఇబ్బందులు తొలిగిపోయే అవకాశం ఉందని ఆశా భావం వ్యక్తం చేశారు.





**తైనేని సరోజన**

తమ పేరు మీదికి తమ భూమిని మార్చాలని కోరుతూ గత పది సంవత్సరాలుగా అన్ని కార్యాలయాల చుట్టూ తిరిగినప్పటికీ తన సమస్య పరిష్కారం కాలేదని మరో మహిళ రైతు తైనేని సరోజినీ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సాదా బైనమా ద్వారా పత్రాలు ఇచ్చినప్పటికీ ధరణి పోర్టల్ లో పేరు నమోదు కాకపోవడంతో రైతుబంధు అందలేదని, బ్యాంకులవారు రుణాలు ఇవ్వలేదని అన్నారు. తన ఇబ్బందులను గుర్తించి నూతన భూ భారతి లో పట్టా అందజేయాలని కోరారు.

**పర్వతాలు**

తాను సాగు చేసుకుంటున్న భూమిలో పలు రకాల పంటలు పండిస్తున్నప్పటికీ నేటి వరకు తన పేరుపై పట్టా కాలేదని మరో రైతు పర్వతాలు తెలిపారు. తాను మోకాపై ఉన్నప్పటికీ ఇతరుల పేరుపై భూమి ఉందని, ఇప్పటికైనా తన పేరుపై పట్టా చేయాలని కోరారు.

# నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

**పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక**

**రూ. లక్ష చొప్పున తొలి దశ బిల్లుల మంజూరు**

**హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంతింటి కల ఆశయాన్ని సాకారం చేసేందుకు గాను ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో భాగంగా నిరుపేదలైన అర్హులకే ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు అనుగుణంగా ప్రతి మండలంలోని ఒక గ్రామం చొప్పున గత జనవరి 26న ప్రభుత్వం ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిందన్నారు. బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయితే లక్ష రూపాయలు, పైకప్పు స్థాయి దాటిన తర్వాత లక్ష రూపాయలు, స్లాబ్ పూర్తయ్యాక రూ. 2 లక్షలు, మొత్తం పనులు పూర్తయ్యాక మిగిలిన లక్ష రూపాయలతో కలిపి ఇలా మొత్తం రూ. 5 లక్షలను ప్రభుత్వం లబ్ధిదారులకు చెల్లిస్తోందన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలో మొదటి విడతలో భాగంగా మొత్తం (716) మంది లబ్ధిదారులను గుర్తించామన్నారు. ఇందులో (354) మంది ఇళ్ల నిర్మాణాలకు మార్కింగ్ చేయగా, (97) మంది లబ్ధిదారులకు బేస్మెంట్ స్థాయి వరకు ఇళ్ల నిర్మాణం జరిగిందన్నారు. ఇందులో భాగంగా తొలి విడతగా బేస్మెంట్ దశ నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి లక్ష రూపాయల చొప్పున ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని, జనగామ జిల్లాకి సంబంధించి బెస్మెంట్ పూర్తయిన నిర్మాణాలకు ఇప్పటివరకు మొత్తం (43) మంది లబ్ధిదారులకు రూ. లక్ష చొప్పున నిన్న (గురువారం) వారి అకౌంట్లలోకి ప్రభుత్వం నగదు జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వెల్లడించారు. మిగతా లబ్ధిదారులకు కూడా రేపటి లోగా జమ అవుతాయన్నారు. మిగిలిన గ్రామాల్లో కూడా అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు ఈ నెల 22 నుంచి 30వ తేదీ లోపు మండల స్థాయి అధికారులు పరిశీలన ప్రక్రియను పూర్తిచేసి, మే 2వ తేదీన గ్రామ పంచాయతీ/వార్డు కార్యాలయాల్లో లబ్ధిదారుల జాబితాను ప్రదర్శిస్తామని, మే 5వ తేదీన అర్హులైన లబ్ధిదారులకు మంజూరు ఇస్తామని కలెక్టర్ తెలిపారు.

## మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పై తప్పుడు ఆరోపణ చేయడం సరికాదు

**స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**





త్మకూర్ ఏప్రిల్ 18 తీన్మార్ న్యూస్:- మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పై కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తూ తప్పుడు లేఖలు రాయడం సరైనది కాదని ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం రోజు ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. కొందరు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కిందిస్థాయి నుండి పైకి వచ్చిన మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పై కొంతమంది తప్పుడు ప్రచారాలు చేస్తూ తప్పుడు లేఖలు రాయడం సరైనది కాదని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి రాకూడదని కొంతమంది పని కట్టుకొని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఎవరు ఏమి చేసినా తప్పనిసరిగా 100కు 100% మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కి తప్పకుండా మంత్రి పదవి వస్తుందని అన్నారు. ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు యూత్ కాంగ్రెస్ నాయకులు తులసిరాజ్ యాదవ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగాధర్ గౌడ్ నాయకులు రహమతుల్లా అక్షర నాగేశ్వర్ గడ్డం శ్రీను మనివర్ధన్ రెడ్డి గంగాబాయ్ శ్రీకాంత్ వంశీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి



వరంగల్ జిల్లా, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): నెక్కొండ మండలం, గోట్లకొండ గ్రామంలో మహిళ సంఘాలచే నిర్వహించే గాయత్రి వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి లు పాల్గొని ప్రారంభించడమైనది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏకాకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణా ప్రజా ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. వాతావరణ సూచన మేరకు ధాన్యం రాశుల వద్ద టార్పిలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. సన్న రకం వడ్లకు క్వింటాల్ కు 500/- రూపాయలు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేసి లోడింగ్ రవాణా త్వరిత గతిన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలి. గన్ని సంచుల కొరత లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలం కాబట్టి వీలైనంతగా నీడలో ఉండాలని రైతులకు సూచించారు. ప్రజల సంక్షేమం,రైతు అభివృద్ధి మా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరి కోతలపై రైతులకు అవగాహన కల్పించి ప్యాడి క్లీనర్ లను పూర్తిస్థాయిలో ఉపయోగించి ధాన్యంలో తాలు లేకుండా , 17% మాయిశ్చర్ తగ్గకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డి సి ఎస్ ఓ కిష్టయ్య, డి ఎం సివిల్ సప్లై సంధ్యారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్లు అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో పంచాయతీ కార్యదర్శి తొలగింపు

**బేస్మెంట్ లెవెల్ లేని ఫోటో అప్లోడ్ చేసాడని చర్యలు**

**పొరపాట్లు జరుగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశాలు**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ముఖ్యమంత్రి మరియు గృహనిర్మాణ శాఖ మంత్రి ఆదేశాలు మేరకు, జనవరి 26 నుండి అమలు ప్రారంభం చేయడం జరిగింది. పైలెట్ గ్రామాల్లో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి స్వంత స్థలం ఉంటే వారికి మంజూరు చేయడం జరిగింది. ఇట్టి లబ్ధిదారులకు ముందుగా పంచాయతీ కార్యదర్శి /వర్క్ ఇన్స్పెక్టర్ మార్క్ అవుట్ ఇచ్చిన తరువాత, బేస్మెంట్ స్థాయి వరకు పూర్తి చేసినాకా, పంచాయతీ కార్యదర్శి/సిబ్బంది , తన లాగిన్లో ఫోటో కాప్చర్ చేసి ఆన్లైన్ లో అప్లోడ్ చేస్తారు. కానీ భద్రాచలం గ్రామ పంచాయతీలో ఓ అధికారి సరిఅయిన విచారణ చేయకుండా బేస్మెంట్ లెవెల్ లేని లబ్దిదారులకు ఆన్లైన్ లో అప్లోడ్ చేసాడని ఆధునిక సాంకేతిక విచారణలో తెలిసింది. అందుకే పూసా జగదీష్ అనే వ్యక్తిని విధుల నుండి తొలగించడం జరిగింది. ఇలాంటి పొరపాట్లు జరుగకుండా చూడాలని, అందరు అధికారులకి జిల్లా కలెక్టర్ ఆదేశించారు, ఎక్కడైనా ఇలాంటి పొరపాట్లలకు పాల్పడిన వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## జనగామ జిల్లాకు చెందిన పలువురు లబ్ధిదారుల వివరాలిలా ఉన్నాయి

**చాలా సంతోషంగా ఉంది**



తనకు ఇల్లు లేదని, ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇంటిని మంజూరు చేసిందని, బేస్మెంట్ పూర్తి కాగా రూ. లక్ష అకౌంట్ లోకి వచ్చాయని, రేపటి నుంచి ఇటుక గోడల నిర్మాణం మొదలవుతుందని అన్నారు. ఈ సందర్భంగా తనకు చాలా ఆనందంగా ఉందని తెలిపింది.

- మర్రోజు రేణుక, నర్మేట మండలం, బొమ్మకూర్ గ్రామం

**ముఖ్యమంత్రి సారుకు ధన్యవాదాలు**



సొంత ఇల్లు లేక గుడిసెలో ఉంటున్నాం. ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నాను. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అర్హులకు ఇల్లు ఇస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు. పేదోళ్ల సొంతింటి కళ నెరవేర్చిన సారు నిండు నూరేళ్లు బతకాలి.

- ముదావత్ శిరీష, తరిగొప్పుల మండలం, వాచ్యా తండా గ్రామం

## సమాజ శాంతిని కమ్యూనిటీ పెద్దలు బాధ్యతగా తీసుకోవాలి

**హైకోర్టు చీఫ్ జస్టిస్ జస్టిస్ సుజోయ్ పాల్**



హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): సమాజంలో వ్యక్తులు, సమూహాల మధ్య వచ్చే వివాదాలను శాంతియుతంగా పరిష్కరించి శాంతియుతమైన సమాజాన్ని స్థాపించడానికి కమ్యూనిటీ పెద్దలు నడుం బిగించాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలకు సంబంధించి ఆయా జిల్లాల న్యాయ సేవ సంస్థలు గుర్తించిన కమ్యూనిటీ మీడియేటర్ల మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలను చీఫ్ జస్టిస్ శుక్రవారం ఉదయం హనుమకొండలో ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ ప్రసంగిస్తూ ఏ వివాదమైనా ఒక వ్యక్తికి వ్యక్తి మధ్యనో లేదా వ్యక్తుల సమూహాల మధ్యనో ఏర్పడుతుందని, అయితే ఆ వ్యక్తి గాని సమూహం గాని ఏదో ఒక కమ్యూనిటీకి చెందిన వారై ఉంటారన్నారు. అటువంటి పరిస్థితిల్లో అదే కమ్యూనిటీ కి చెందిన పెద్దవారు వారికి నచ్చచెప్పినట్లయితే వివాదాలు సుహృద్భావ వాతావరణంలో పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ బృహత్తర ఆలోచన నుంచి ఉద్భవించినదే కమ్యూనిటీ మీడియేషన్ విధానమన్నారు. మొదటిసారిగా భారతదేశంలో కేరళ రాష్ట్రంలో ఈ విధానం విజయవంతం అయిందని పేర్కొన్నారు. సమాజంలోని కమ్యూనిటీ పెద్దలు కోర్టుల దాకా రాకుండా వేల సంఖ్యలో వివాదాలను పరిష్కరించారన్నారు. ఆ తరువాత ఈ విధానం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చేరి అక్కడ కూడా విజయవంతమైందన్నారు. అయితే 2023వ సంవత్సరంలో వచ్చిన మీడియేషన్ చట్టం ఈ విధానానికి చట్టబద్ధత కల్పించిందని ఆయన అన్నారు. ముఖ్యంగా గత కొన్ని దశాబ్దాలుగా భార్యాభర్తల మధ్య తగాదాలు, తల్లిదండ్రులు పిల్లల మధ్య తగాదాలు సమాజంలో పెరిగిపోతున్నాయని వీటికి చక్కటి పరిష్కారం కమ్యూనిటీ మీడియేషన్ అని జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం కావడం, ఇంటిలో సర్ది చెప్పే పెద్దలు లేకపోవడం భార్యాభర్తల మధ్య ఇగోలు ఏర్పడి వారి మధ్య వివాదాలకు ఎక్కువగా కారణం అవుతున్నాయని అన్నారు. వివాదాలను సమాజ కమ్యూనిటీ పెద్దలు పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయస్థానాలలో కేసులు ఉంటే, ఇరుపక్షాలలో ఒకరు గెలిస్తే మరొకరు పైకోర్టుకు వెళ్తారని కానీ కమ్యూనిటీ మీడియేషన్ విధానంలో వివాదం పరిష్కారమైతే వ్యక్తులే కాకుండా కుటుంబాలు కూడా సంతోషంగా ఉంటాయని ఇటువంటి గురుతర బాధ్యతను పెద్దలు తమ భుజస్కంధాల మీద వేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మధ్యప్రదేశ్లోని గ్వాలియర్ లో ఒక విశ్రాంత వైస్ ఛాన్సలర్ కమ్యూనిటీ మీడియేటర్ గా సాధించిన విజయాలను వివరించారు. కలహిస్తున్న భార్య భర్తలకు ఒక తండ్రి లాగా తాత లాగ నచ్చచెప్పి వారిని కలిపినట్లు ఆయన చెప్పారన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్.పంచాక్షరి మాట్లాడుతూ నిజామాబాద్, కామారెడ్డి, హైదరాబాద్ లో ఈ కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు విజయవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. గత ఏప్రిల్ ఏడవ తారీకున కామారెడ్డి లో ఒకేసారి 12 కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు బి వి నిర్మల గీతాంబ, సిహెచ్ రమేష్ బాబు ఇతర జిల్లాల న్యాయమూర్తులు, వరంగల్ హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం. సాయి కుమార్, క్షమా దేశ్ పాండే తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి**



వరంగల్, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): వరంగల్ పశ్చిమ నియోజకవర్గం వరంగల్ 11వ డివిజన్ లో ఎం.పి ల్యాడ్ నిధులతో 15 లక్షల రూపాయలతో రంగంపేట సిసి రోడ్డు నిర్మాణానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ ఎం.పి. కడియం కావ్యాతో కలిసి శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామని అన్నారు. డివిజన్ లోని ప్రతి వార్డులో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ న నిర్మాణం చేపడుతామని అన్నారు. అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలి. మంజూరు చేసిన పనులను నిర్ణీత సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం సమపలలో సాగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందు వెళుందని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గన్నారపు సంగీత్ కుమార్, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, నాయకులు మహమ్మద్ సమద్, సయ్యద్ అజ్గర్, మాడిశెట్టి రాజ్ కుమార్, గద్దల శివ ప్రసాద్, గన్నారపు కమల్, రమేష్, క్రాంతి, పవన్, మాలతి, సుభద్ర, మహేష్, నిర్మల, ఝాన్సి తదితరులు పాల్గొన్నారు.

## పోయింది అధికారం మాత్రమే

**ప్రజల గుండెల్లో ఉన్నది.. గులాబీ జెండానే**

**బడే నాగ జ్యోతి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్మన్**



ములుగు, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి మాజీ జడ్పీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడ్డె నాగజ్యోతి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఓరుగల్లులో ఈనెల 27వ తేదీన భారీ బహిరంగ సభకు ములుగు నియోజకవర్గం నుండి ప్రజలు,కార్యకర్తలు, నాయకులు మరియు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు, భారీగా తరలిరావాలని బడే నాగజ్యోతి తెలిపారు. ప్రపంచ చరిత్రలో నిలిచిపోయే సభలు నిర్వహించిన సత్తా బిఆర్ఎస్ పార్టీ ఉన్నదని తెలిపారు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని వారికి భరోసాగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, బిసి సెల్ అధ్యక్షులు రాసమల్ల సురేందర్, జిల్లా యూత్ అధ్యక్షుడు కోగిల మహేష్, మల్లంపల్లి మండల అధ్యక్షుడు పాలెపు శీను, ములుగు టౌన్ అధ్యక్షుడు చెన్న విజయ్, వేల్పుల సత్యం, ముడతనపల్లి మోహన్, వాంకుడోత్ రాందాస్, గండి కుమార్, గొర్రె సమ్మయ్య, ఆదిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా అగ్గలయ్య గుట్టను సందర్శించిన దాస్యం



హనుమకొండ, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ చారిత్రక కట్టడాల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు తెలంగాణ ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ హనుమకొండలోని ప్రముఖ చారిత్రక ప్రదేశం అగ్గలయ్య గుట్టను సందర్శించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ మన పూర్వీకుల కృషిని ప్రతిబింబించే వారసత్వ సంపదలను సంరక్షించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు అందించాలన్నది తన లక్ష్యం అన్నారు. అందుకే కెసిఆర్ హయాంలో అగ్గలయ్య గుట్టకు చారిత్రక ప్రాధాన్యతను గుర్తించి వందల ఏళ్లనాటి జైన విగ్రహాలు కలిగిన గుట్టను రూ. 1.5 కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. గతంలో మరుగునపడిన ఈ ప్రదేశాన్ని ఇప్పుడు ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దినందుకు సంతోషంగా ఉందని అన్నారు. తద్వారా అగ్గలయ్య చరిత్రకు గుర్తింపు లభించిందని అన్నారు. అగ్గలయ్య పశ్చిమ చాళుక్యులు, కల్యాణి చాళుక్యుల కాలంలో సేవలందించిన ప్రాచీన వైద్య నిపుణులని ఆయన చేసిన వైద్య సేవలు, పరిశోధనలు మన ప్రాంత చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయని తెలిపారు. అగ్గలయ్య పేరును మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడమే లక్ష్యంగా అగ్గలయ్య గుట్ట అభివృద్ధికి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వివరించారు. జైన సంప్రదాయానికి చెందిన ప్రాచీన జినాలయాలు, విద్యా కేంద్రాలు, వైద్య సేవలకు కేంద్రంగా ఈ ప్రాంతం ఉండేదని,అటువంటి చారిత్రక ప్రదేశాలను గుర్తించి తరతరాల పాటు గుర్తుంచుకునే విధంగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అంతర్జాతీయ చారిత్రక కట్టడాల దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు గంద్రకోట రాకేష్ యాదవ్, పబ్బోజు శ్రీకాంత్ చారి, మూటిక రాజు, బయ్య శోభన్, పులి అర్జున్, రవీందర్, హరికృష్ణ, కొండ బాబు, సమ్మయ్య, జబ్బర్ పాషా, సందీప్, పాల్గొన్నారు.

## ఏరియా ఆస్పత్రిలో సాంబయ్యను పరామర్శ పోరీక గోవింద్ నాయక్

కనాయిగూడెం, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కనాయిగూడెం మండలం తుపాకుల గూడెం గ్రామానికి చెందిన సాంబయ్య కడుపు నొప్పితో బాధ పడుతూ జిల్లా ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూనారు. నిన్న డాక్టర్లు ఆపరేషన్ చేయగా ఈ రోజు ఉదయం సాంబయ్య పరామర్శించి ఆరోగ్య యోగా క్షేమాలు తెలుసుకొని ఆయనకు సర్జరీ చేసిన డాక్టర్ల సేవలు అభినందనీయం అని కృతజ్ఞతలు తెలిపారు.





# ప్రజా సమస్యలపై పోరాడేదెవరు?

దేశంలో సమస్య ఏదైనా ఉద్యమించాల్సిన అసవరం ఏర్పడింది. ఆయా వర్గాలు తమ అవస్థలను తెలియ చేసేందుకు ఎక్కడిక్కడ ఉద్యమ రూపంలో ప్రభుత్వాలకు తెలియచేయాల్సి ఉంటుంది. ఎందుకంటే పార్లమెంట్, అసెంబ్లీలు అధికార పార్టీ, విపక్షాల సొంత ఎజెండాలతో నడుస్తున్నాయి. కేంద్రంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో పాటు, ఆయా రాష్ట్రాల్లో పాలక,ప్రతిపక్షాలు కూడా సొంత ఎజెండానే అనుసరి స్తున్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన జరగడం లేదు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై అందరిదీ ఒకటేదారి. ఈ క్రమంలో జాతీయస్థాయి ఉద్యమం చేస్తేనే విపక్షాలను ప్రజలు నమ్ముతారు. అలాగే ఆయా రాష్ట్రాల్లో ప్రజారంజక పాలన అందిస్తేనే ఇది సాకారం అవుతుంది. తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూ వస్తున్న ప్రాంతీయ పార్టీలు కేంద్రంపై యుద్దానికి కదిలినా ప్రజలు నమ్మరని గుర్తించాలి. ఇడి కేసులపై ధర్నాలు చేస్తున్న కాంగ్రెస్ కూడా అసలు ప్రజా సమస్యలపై పోరాటం చేయడం లేదు. కేవలం తన రాజకీయ లబ్దికి అవసరమైన విషయాలపైనే పోరాటాలను, విమర్శలను ఎంచుకుంటోంది. అయితే ఇవన్నీ పక్కన పెట్టి ఉద్యమం చేయడానికి అడపాదడపా లెఫ్ట్ పార్టీలు రంగంలోకి దిగుతున్నా..వాటి బలం చాలడం లేదు. ఇప్పటికే లెఫ్ట్ పార్టీలతో పాటు, దాని అనుబంధ సంస్థలు,కార్మిక సంఘాలు వివిధరూపాల్లో పోరాటాలు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో సమస్యలను ఆధారం చేసుకుని ఉద్యమిస్తున్నాయి. ఈ దశలో ఇక ఉమ్మడిగా పోరు చేయడానికి అన్ని పార్టీలను కలుపుకుని పోవడానికి సిద్దం కావాలి. అయితే ఆయా రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితుల కారణంగా కొంత వెనకడుగు తప్పడం లేదు. బెంగాల్లో మమతపై పోరాటం చేస్తున్న లెఫ్ట్ పార్టీలకు కాంగ్రెస్‌తో కలసిపోరాడలేక పోతున్నాయి. కేరళలో కూడా అలాంటి పరిస్థితులే ఉన్నాయి. అయితే స్థూలంగా స్థానిక సమస్యలపై పోరాటాలు చేసేలా ఆయా రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవడం అసవరమని అన్ని పార్టీలు గుర్తించాలి. అయితే ఆయా పార్టీల్లో ఉన్న అనైతక్యతను క్యాష్ చేసుకోవాలని బిజెపి ఊస్తోంది. విపక్ష పార్టీలు పాలిస్తున్నా రాష్ట్రాల్లో నేతల అవినీతిపై కూడా బిజెపి కాచుకుని కూచుంది. ఇవన్నీ కూడా బిజెపికి కలసివచ్చేలా ఉన్నాయి. అయితే సమస్యల ఆధారంగా పోరాడాలని వివిధ పార్టీలు ముందుకు వస్తే ప్రజల మద్దతు తప్పకుండా లభిస్తుంది. ప్రధానంగా రైతాంగ, కార్మిక సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం దేశంలో ఏర్పడింది. ఎందుకంటే పెట్రో, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలు వంటివాటిపై పోరాడాల్సిన అసవరం నిరంతరంగా ఉంది. ఉత్తరాదిలో పది రాష్ట్రాల్లో రైతులు ఆందోళనకు దిగి కేంద్రానికి ముచ్చెమటలు పట్టించారు. గతంలో తమిళనాడు రైతులు కూడా ఢిల్లీ వేదికగా ఆందోళను దిగారు. అయితే రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం విఫలమయ్యింది. సాగుచట్టాలను వెనక్కి తీసుకున్నా రైతు సంక్షేమానికి ఒక్క గట్టి నిర్ణయం కూడా తీసుకోలేదు. దీనిని ఆసరగా చేసుకుని రైతులను కలుపుకుని ఉద్యమించేందుకు రాజకీయ పార్టీలు ముందుకు వస్తున్నా..వారిలో నిజాయితీ కానరావడం లేదు. మోడీ పదేళ్ల పాలనలో దేశంలోని సామాన్య ప్రజల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితులు దిగజారాయి. దేశంలో 50 శాతంపైబడి ప్రజానీకం వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. అలాంటి వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడింది. రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని ప్రధాని మోడీ హామీలు అటకెక్కాయి. దేశంలో 42 శాతం రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అంటున్నారు. గత పదేళ్ల యూపిఎ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా అమలు చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకు పోయిందన్న ఇమర్శలను రాజకీయ పార్టీలు పట్టించుకోవడం లేదు. దేశంలో రైతుల వద్ద భూములను వివిధ పరిశ్రమల అవసరాల కోసం బలవంతంగా లాక్కొంటున్న తీరును ఎండగట్టాల్సి ఉంది. దేశంలోని 80 శాతం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులున్నారు. ప్రజాస్వామ్య హక్కులపై దాడి కొనసాగుతోంది. ప్రజలను కుల, మత ప్రాతిపదికన విభజిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. కులగణన కూడా కేవలం రాజకీయ లబ్ది కోసం తప్ప మరోటి కాదు. నిరుద్యోగం పెరిగింది. ఉన్న ఉద్యోగాలు ఊడి పోతున్నాయి. విద్యా, వైద్యం, ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటీకరణ బలంగా నాటుకుంది. కార్పొరేట్ శక్తుల ప్రభావం ప్రభుత్వ పాలనలోకి చొచ్చుకొచ్చేందుకు తలుపులు తెరిచారు. మేక్ ఇన్ ఇండియా నినాదంలో పస లేదు. ఉన్న పరిశ్రమలే మూత పడుతున్నాయి. మొత్తంగా దేశంలో ప్రజలందరూ సమస్యలను ఎదుర్కొంటున్నారు. సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ప్రజలు గుర్తించారు. ఈ మేరకు దగాపడ్డ వర్గాలను కలుపుకుని ఉద్యమించేందుకు ఉద్యుక్తులు కావాల్సి ఉంది. ప్రజలే తమ సమస్యలను ఎజెండాగా చేయాలి. ఆయా రంగాల్లో ఉన్న వారిని గుర్తించి సమస్యలపై జాతీయస్థాయి పోరాటాలు ఉధృతం చేయాలి. ఇందుకు కలసివచ్చే రాజకీయ పార్టీలను కూడా కలపుకుని పోవాలి. ట్రంప్ సుంకాలు, ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆర్థివేత్తలు అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి పరిస్థితికి అద్దం పడుతోంది. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెడుతున్నారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. నిరుద్యోగం మరింత పెరుగుతోంది. పెరిగిన ధరల వలన కొనుగోలు శక్తి తగ్గుతోంది. పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించకపోవడం వలన రవాణాఛార్జీలు పెరిగి ధరలు అమాంతంగా పెరిగి పోతున్నాయి. విపక్షాలు ఇప్పుడు ఈ సమస్యలపై దృష్టి సారించాలి.

# బీజేపీలో మారుతున్న సమీకరణాలు

## సమర్థ అధ్యక్షుడి ఎంపిక కోసం కసరత్తు

## పార్టీ, ప్రభుత్వంలో మార్పులు అంటూ ప్రచారం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** బీజేపీ తదుపరి అధ్యక్షుడి ఎంపికపై బిజెపి ఇంకా స్పష్టత ఇవ్వకున్నా.. సమర్థ నేత అన్వేషణలో ఉన్నట్లు తెలుస్తోంది. దక్షిణాదికి చెందిన, బలహీనవర్గాలకు చెందిన నాయకుడిని ఎంపికచేసే పనిలో ఉన్నట్లు దేశ రాజధానిలో వార్తలు ప్రచారం అవుతున్నాయి. బిజెపి జాతీయ అధ్యక్షుడితో పాటు, పలు రాష్ట్రాల అధ్యక్షులను నియమించాల్సి ఉంది. సామాజిక సమీకరణాలు కూడా ముఖ్యమే. అన్నింటికీ మించి ఆర్‌ఎస్‌ఎస్ భావజాలానికి దగ్గరగా ఉన్న సమర్థ నేత కూడా అవసరమే. ఈ క్రమంలో గతంలో శివరాజ్ సింగ్ చౌహాన్ పేరు బలంగా వినిపించింది. మధ్యప్రదేశ్ సిఎంగా బలమైన ముద్ర వేసారు. ఇప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా మంచిపేరు తెచ్చుకున్నారు. ఆయనపట్ల ఆర్‌ఎస్‌ఎస్‌కు వ్యతిరేకత ఉండకపోవచ్చు. ఇదంతా ఒక ఎత్తయితే దక్షిణాదిలో పార్టీని బలోపేతం చేసుకునే దిశగా బిజెపి అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో ఇటీవల ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయాన్ని మోడీ సందర్శించడం కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ క్రమంలో త్వరలో భారతీయ జనతా పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ కీలక మార్పులు జరగనున్నట్లు రాజకీయ ప్రచారం సాగుతోంది. మరో వారం పది రోజుల్లో బీజేపీకి జాతీయ అధ్యక్షుడు రానున్నారు. పార్టీపై పూర్తిగా పట్టుబిగించి ప్రభుత్వానికి దిశానిర్దేశర చేయనున్న బలమైన నేతనే పార్టీ అధ్యక్షుడుగా నియమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నేతలకు, బీజేపీ అగ్రనేతలకు మధ్య చర్చ సాగిందన్న ప్రచారం కూడా ఉంది. ఈ క్రమంలోనే బలమైన నేత అన్వేషణలో ఉన్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, హరియాణా సహా పలు రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను కూడా నియమించాల్సి ఉంది. పార్టీలో సిద్దాంతానికి కట్టుబడి ఉండే నేతలను ప్రధాన కార్యదర్శులుగా, కార్యదర్శులుగా నియమించే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు.. ప్రధాని మోదీ పూర్తిస్థాయి



మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరపనున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం ఉంది. పార్టీలో సుదీర్ఘకాలం పనిచేస్తున్నవారికి అవకాశం కల్పించనున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. పార్టీలోనూ, మంత్రివర్గంలోనూ యువనేతలకు కూడా కీలక ప్రాధాన్యం కల్పించనున్నట్లు-తెలిసింది. నాలుగైదు రాష్ట్రాల్లో గవర్నర్లను కూడా మార్చే అవకాశాలు లేకపోలేదు. మరోవైపు హోంమంత్రి అమిత్ షా కూడా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ తో చర్చలు జరిపారు. మోదీ కూడా వీరితో మంతనాలు జరిపినట్లు సమాచారం. తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలైను కేంద్రంలోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఆయన దక్షిణాదిలో,ముఖ్యంగా తమిళనాడులో ప్రభావంచూపే నేతగా ఎదిగారు.అన్నాడిఎంకేతో బీజేపీ జతకట్టడంతో ఆయన తమిళనాడు అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకున్నారు. అన్నామలైను కేంద్ర మంత్రివర్గంలో చేర్చుకునే అవకాశం కూడా లేకపోలేదని పార్టీ వర్గాలు అంటున్నాయి.




# విద్యార్థుల వీసాల రద్దులో 50శాతం భారతీయులే

## ఆందోళన వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ

## అమెరికా దృష్టికి తీసుకెళ్లాలన్న జైరామ్ రమేశ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 :** అమెరికాలోని విదేశీ విద్యార్థుల వీసాలను ట్రంప్ యంత్రాంగం పెద్ద మొత్తంలో రద్దు చేస్తున్న క్రమంలో కేంద్రం జోక్యం చేసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అమెరికా ప్రభుత్వం రద్దు చేసిన వీసాల్లో 50 శాతం భారతీయ విద్యార్థులవేనని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ అంశాన్ని కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జై శంకర్ అమెరికా దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 327 వీసా రద్దు కేసులు తమకు అందినట్లు అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ తాజాగా ప్రకటన జారీ చేసింది. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తంచేసింది. అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్‌కు అందిన నివేదికల ప్రకారం ప్రభుత్వం రద్దు చేసిన 327 వీసాల్లో 50శాతం భారతీయులు ఉన్నారని.. అయితే వారి వీసా రద్దుకు సరైన కారణాలు పేర్కొనలేదని జైరాం రమేశ్ పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారని అన్నారు. ఇటువంటి చర్యల వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. నివేదిక ప్రకారం.. వీసాలు రద్దు చేసిన విద్యార్థుల్లో 50శాతం మంది భారత్‌కు చెందినవారు కాగా 14శాతం మంది చైనా దేశీయులు. తర్వాతి స్థానాల్లో దక్షిణ కొరియా, నేపాల్, బంగ్లాదేశ్ విద్యార్థులు ఉన్నారు. దీనిపై ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ మాట్లాడుతూ.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్, ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అంతర్జాతీయ విద్యార్థులను లక్ష్యంగా చేసుకున్నాయని పేర్కొంది. ఈవిషయంపై భారత విదేశాంగ శాఖ నుంచి ఎటు-వంటి స్పందన లేదు. చట్టబద్దమైన పత్రాలు లేని విద్యార్థులను దేశం నుంచి బహిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు. తాజాగా ట్రంప్ యంత్రాంగం పలు యూనివర్సిటీలలోని విద్యార్థుల వీసాలను రద్దు చేసింది. విదేశాంగ శాఖ తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ విదేశీ విద్యార్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అకస్మాత్తుగా వీసాలు రద్దు చేయడంతో చదువులు కొనసాగించలేకపోతున్నామని.. తమ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. కాగా నిరసన కార్యక్రమాలలో పాల్గొనని వారి వీసాలు కూడా రద్దయినట్లు- కళాశాలలు పేర్కొంటున్నాయి. వీసాల రద్దుకు అధికారులు సరైన కారణాలు కూడా తెలియ జేయట్లేదని విద్యార్థులు వాపోయారు.

# బంగ్లా మైనార్టీ హిందువులను రక్షించండి

## యూనస్ వ్యాఖ్యలకు భారత్ ధీటుగా జవాబు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 :** పశ్చిమ బెంగాల్‌లో వక్ఫ్ సవరణ చట్టంతో నెలకొన్న హింసపై బంగ్లాదేశ్ ముఖ్య సలహాదారు ముహమ్మద్ యూనస్ స్పందించిన తీరుపై భారత్ ఘాటుగా సమాధానం చెప్పింది. గత వారం బెంగాల్ రాష్ట్రంలోని ముర్షిదాబాద్ జిల్లాలో చెలరేగిన హింసలో ముగ్గురు మరణించగా, వందలాది మంది గాయపడిన మైనారిటీ ముస్లిం వర్గాలను రక్షించాలని భారత ప్రభుత్వాన్ని యూనస్ కోరారు. ఇక, బంగ్లాదేశ్ వ్యాఖ్యలను విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తోసిపుచ్చారు. ఇలాంటి అనవసరమైన వ్యాఖ్యలు చేయడం కంటే, తమ దేశంలోని మైనారిటీల హక్కులను కాపాడు కోవడంపై దృష్టి పెట్టాలని చురకలు అంటించాడు. బంగ్లాదేశ్ మైనార్టీలపై కపట ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు. బంగ్లాలో మైనారిటీలపై జరుగుతున్న హింస నుంచి దృష్టిని మళ్లించే ప్రయత్నంగా అభివర్ణించారు. ఇక, గత సంవత్సరం మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనా పదవీచ్యుతులైనప్పటి నుంచి బంగ్లాదేశ్‌లో పరిస్థితి గందరగోళంగా ఉంది. బంగ్లాలో మైనార్టులుగా ఉన్న హిందువులపై తీవ్రవాద ఇస్లామిస్టులు అనేకసార్లు దాడులకు పాల్పడ్డారు. దాదాపు 200 దేవాలయాలను ధ్వంసం చేయగా.. పూజారులను అరెస్టు చేశారు.. మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని హింసించారనే ఆరోపణలను బంగ్లాదేశ్ తరచుగా ఖండించింది.

# పంజాబ్ ఉగ్రవాది హర్‌ప్రీత్ సింగ్ అరెస్ట్

## అమెరికాలో అదుపులోకి తీసుకున్న పోలీసులు


**చండీఘడ్, ఏప్రిల్ 18 :** పంజాబ్ పోలీసుల్ని వణికించిన ఉగ్రవాది హర్‌ప్రీత్ సింగ్ అలియాస్ హ్యాపి పాసియాను అమెరికాలో అరెస్టు చేశారు. హర్‌ప్రీత్ అరెస్టుకు చెందిన ఫోటోలను విడుదల చేశారు. అతన్ని ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కస్టడీకి తీసుకెళ్లారు. అక్రమ రీతిలో అమెరికాలో ప్రవేశించిన హరిప్రీత్ .. బర్నర్ ఫోన్ల ద్వారా అరెస్టు నుంచి ఇన్నాళ్లూ తప్పించుకున్నాడు. ఇండియాలో అతను మోస్ట్ వాంటెడ్ క్రిమనల్. అతని తలపై 5 లక్షల నజరానా కూడా ఉన్నది. పంజాబ్‌లో ఇటీవల జరిగిన హింసకు ఇతనే ప్రధాన కారకుడు. గడిచిన ఆరు నెలల్లో 14 ఉగ్రదాడులు జరడానికి కారణంగా హరిప్రీత్ అని పోలీసులు పేర్కొన్నారు. 2024 నవంబర్ నుంచి అమృత్‌సర్‌లో వరుసగా పేలుళ్లు జరిగాయి. ఆ పేలుళ్ల వెనుక ఇతన హస్తం ఉన్నట్లు- తేలింది. పేలుళ్లకు తానే కారణమని అతను సోషల్ మీడియాలో ప్రచాచం చేశాడు. పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్‌ఐ, బబ్బార్ కల్సా ఇంటర్నేషనల్‌తో జత కలిసి హరిప్రీత్ సింగ్ పంజాబ్‌లో ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడినట్లు- భద్రతా దళాలు ఆరోపించాయి. తాజాగా ఓ యూట్యూబర్ ఇంటితో పాటు- బీజేపీ నేత మనోరంజన్ కాలియా ఇంటిపై కూడా అతను దాడి చేయించాడు. ఈ రెండు ఘటనలు జలంధర్‌లోనే జరిగాయి.

# దళిత విద్యార్థులు వివక్షను ఎదుర్కోరాదు

## రోహిత్ వేముల చట్టాన్ని రూపొందించండి

## కర్నాటక సిఎం సిద్దరమాయ్యకు రాహుల్ లేఖ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 :** ఆత్మహత్య చేసుకున్న సెంట్రల్ వర్సిటీ విద్యార్థి రోహిత్ వేముల పేరు అందరికీ గుర్తుండే ఉంటుంది. గతంలో పలు కారణాలతో హెచ్‌సీయూలో ఆత్మహత్యకు పాల్పడ్డ దళిత విద్యార్థి రోహిత్ వేముల పేరును చాలా కాలం తర్వాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తావించారు. విద్యావ్యవస్థలో నేటికి బలహీన వర్గాలు కుల వివక్షను ఎదుర్కొంటున్నాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దళిత విద్యార్థులెవరూ అటువంటి వివక్షను ఎదుర్కోకుండా ఉండాలంటే 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించాలని.. రాష్ట్రంలో ఈ చట్టాన్ని అమలు చేయాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు సూచించారు. ఈ మేరకు కర్ణాటక సీఎంకు రాహుల్ గాంధీ లేఖ రాశారు. నేటికి కూడా మన విద్యావ్యవస్థలో దళిత, ఆదివాసీ, ఓబీసీ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థులు ఇటువంటి వివక్షను ఎదుర్కోవడం సిగ్గుచేటు. వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలి. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఇకనైనా ఈ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని రాహుల్ గాంధీ లేఖలో పేర్కొన్నారు. వేముల రోహిత్ 2016లో ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఆత్మహత్యకు యూనివర్సిటీ అధికారులు, ఇతర విద్యార్థి సంఘాలే కారణమనే ఆందోళనలు సాగాయి. దేశవ్యాప్తంగా అనేక రాజకీయపార్టీలు స్పందించాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రెండుసార్లు హైదరాబాద్‌కు వచ్చి వెళ్లారు. పోలీసులు దర్యాప్తు చేసి 2023 నవంబరులో తుది నివేదిక రూపొందించారు. గతేడాది మార్చి 21న దర్యాప్తు అధికారి ఆ నివేదికను న్యాయస్థానానికి సమర్పించారు. అతని ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని హైకోర్టుకు పోలీసులు తెలియజేశారు. అలాగే అతను ఎస్సీ అనేందుకు ఎటువంటి ఆధారాలు కూడా లేవని, బీసీ వడ్డెర కులానికి చెందినవాడని పేర్కొన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు పలు పిటిషన్లలో విచారణను ముగించింది. అనంతరం అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ఈ కేసుపై పునఃదర్యాప్తు కొనసాగించాలని ఆదేశించింది. పోలీసులు విచారణ ప్రారంభించారు. ఈ క్రమంలో రాహుల్ కర్నాటక సిఎం సిద్దరామయ్యకు లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవడానికి సిద్ధరామయ్య



కృషి చేస్తారని తాను నమ్ముతున్నట్లు రాహుల్ పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న ఎందరో యువకులు ప్రాణాలు కోల్పోయారని.. ఇకనైనా ఇటువంటి హత్యలకు ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందని రాహుల్ అన్నారు.

# అట్టడుగు వర్గాలను ఆదుకోవడంలో నిర్లక్ష్యం

## శ్రామికులను విస్మరిస్తున్న ప్రభుత్వాలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** సామాజిక న్యాయం అంటే సమాజంలో అట్టడుగున ఉన్న దళితులు, ఆదివాసీలు, బడుగు బలహీనవర్గాలవారు ఇతర కులాలతో పాటు సమానంగా అభివృద్ధి కావడం. అంటరానితనం, కుల వివక్ష అంతం కావాలి. బలహీనులపై దాడులు చేసిన మోతుబరులతో రాజీ కుదిర్చే అధికార యంత్రాంగం తీరు మారి, 'చట్టం తన పని తాను చేసుకునేలా' రూపొందడం విధానాల మార్పు ద్వారానే సాధ్యం. గిరిజనులు కేంద్రీకరించివున్న 30 మండలాల్లో సగం ఆవాసాలకు కనీసం రోడ్డు కూడా లేదని రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు ఘోషిస్తున్నాయి. మహిళపై నేరాలు నానాటికీ పెచ్చరిల్లుతున్నాయి. దళిత, గిరిజన, వెనుకబడిన తరగతులు, మహిళలు, మైనార్టీ తరగతుల సమస్యల పరిష్కారానికి రాయితీలు కల్పించడం మాత్రమే పరిష్కారం కాదు. శ్రామికులకు, ఆరుగాలం కష్టపడ్డ అన్నదాతలకు శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడంలేదు. వారి కష్టఫలితం వారికి దక్కితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. అదే విధంగా కార్మికులకు కనీసవేతనం 18 వేలు చెల్లించడంతోపాటు, కార్మిక చట్టాలను పటిష్టపర్చడం అవసరం.అప్పుడో ఇప్పుడో నష్ట పరిహారం లేదా సబ్సిడీ ఇవ్వడం కాకుండా పంట పండించడానికి చేసిన ఖర్చుకు 50 శాతం అదనంగా ధర రైతుకు చెల్లించేలా చట్టం చేయాలి. కౌలురైతులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపట్ల ప్రత్యామ్నాయ కార్యక్రమం స్పష్టమైన డిమాండ్లు రూపొందించింది. యువ ఉద్యోగులు, ఉపాధ్యాయుల మెడ మీద కత్తిలా వేలాడుతున్న సిపిఎస్ విధానాన్ని తెచ్చింది వాజ్‌పాయి ప్రభుత్వమే. మన్మోహన్ సింగ్‌తో పాటు రాజశేఖరరెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వాలు దాన్ని యధాతథంగా అమలు చేశాయి. సిపిఎస్ రద్దు చేస్తామని 2014లో హామీనిచ్చిన చంద్రబాబు ఆ ఊసే ఎత్తలేదు. పెట్టుబడిదారీ విధానాన్ని అమలు చేస్తున్న ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీలు ఖజానాను సంపన్నులకు దోచిపెట్టడమేగాక అవినీతిని పెంచి పోషిస్తున్నాయి. ప్రపంచబ్యాంకు ఆదేశిత సంస్కరణలు, జలయజ్ఞం వగైరా అవినీతి అందరికీ తెలిసిందే! అవినీతి రహితంగా ప్రభుత్వ పాలన, పారదర్శకంగా నిర్ణయాలు, పంచాయతీలకు మున్సిపాలిటీలకు నిధులు వంటి అంశాలను ప్రత్యామ్నాయ కార్యక్రమం పేర్కొంది. రాజకీయ అవినీతిని అంతం చేయడం ప్రత్యామ్నాయ శక్తులకే సాధ్యం. ఎన్నికల సంస్కరణలు, ప్రధానంగా దామాషా ఎన్నికల విధానం నేటి అవసరం. మౌలికమైన భూమి సమస్య మొదలు విశ్వ వ్యాపితమైన పర్యావరణ అంశం వరకు అనేక విషయాలపై ప్రత్యామ్నాయ కార్యక్రమం పూర్తిగా సామాన్య పజల కోర్కెలను ప్రతిబింబించేదిగా వుంది. సంపన్నుల కొమ్ముకాసే చర్యలవల్ల కొద్దిమంది కోటీశ్వరులవుతున్నారు. కాబట్టి ఈ విధానాలకు ప్రత్యామ్నాయం రావాలి.

# పేదరికం నుండి బయటపడుతున్న జనం

## కేంద్రం అనుసరిస్తున్న విధానాలే కారణం

## కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి



**కర్నూలు,ఏప్రిల్ 18 :** కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ప్రజలు పేదరికం నుండి బయటపడుతున్నారని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. శుక్రవారం కర్నూలులోని గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ సైట్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత 10 సంవత్సరాల నుంచి ప్రధాని నరేంద్ర మోదీ పరిపాలనలో దేశం అగ్రగామిగా దూసుకుపోతుందన్నారు. దేశంలో 10 సంవత్సరాల క్రిందట 18 వేల 700 గ్రామాలకు కరెంటు సౌకర్యం ఉండేదని, ప్రస్తుతం ప్రతి ఇంటిలోనూ కరెంటు–తో పని చేసే వస్తువులు ఉన్నాయన్నారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా పేదలు తక్కువ ఛార్జీలకే విద్యుత్ వినియోగించుకుంటు–న్నారు. ఒకసారి వాడిన నీటితో విద్యుత్ ఉత్పత్తి చేయడం, విద్యుదుత్పత్తికి మళ్లీ అదే నీటిని వాడటం చాలా మంచి విధానం. ఈ విధమైన ఆలోచనలు, యూనిక్ ప్రాజెక్టు వల్ల దేశం మరింత అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రాజెక్టుకు 60 సంవత్సరాలకు పైగా పని చేసే సామర్థం ఉంది. అతి త్వరలో పూర్తి సామర్థంతో పనిచేస్తుంది. కేవలం సోలార్ విద్యుత్ పైనే ఆధారపడి ఉండకూడదని ప్రత్యామ్నాయంగా గాలి విద్యుత్తు, నీటి విద్యుత్తును కూడా వినియోగించుకోవాలని అన్నారు.

# కోరికలే అసలు శత్రువులు !

(ఆధ్యాత్మిక చింతన )

తిరుమల, ఏప్రిల్ 18: కోరికలు ఎప్పుడూ.. మనలను పరుగులు పెట్టిస్తుంటాయి. అదికావాలి...ఇది కావాలన్న జిహ్వాను రగిలిస్తుంటాయి. శరీరమన్నాక మార్పులు సహజం. శరీరం మార్పులకు లోనై పుట్టుక నుంచి చావు వరకు యవ్వనం, వార్థకం వంటి లక్షణాలను పొందుతుంది. యవ్వనంలో ఉంటే ముసలితనం వచ్చేస్తుందని భయపడతాం. ధనవంతులమైతే అనుకోకుండా పేదవాళ్లమైపోతామేమో అని భయపడతాం. ఏ స్థితిలోనూ భయం కలిగించనిది ఒకే ఒక్కటి. అదే వైరాగ్యం. 'నాకు అక్కర్లేదు!' అనుకునే వాడు ఉన్నంత నిర్భయంగా మరెవ్వడూ ఉండడు. 'నాకిది కావాలి!' అనుకుంటే వంద రకాల తాపత్రయాలు పడాల్సిందే. శివుడు మన్మథుని గర్వాన్ని నిర్మూలనం చేశాడు. మనం కూడా శివ భక్తులమై సంసారంలో ఉంటూనే కామవాంఛలను జయించాలి. అది గ్రహిస్తే యాభై ఏళ్లు దాటే సరికి కాస్త నెమ్మదిగా వైరాగ్య మార్గంలో పడతాం. అప్పుడు నిర్భయంగా ఉండగలుగుతాం. జీవితంలో ఏదైనా భయం కలిగించేదే. పాండిత్యం సంపాదిస్తే, అంతకన్నా ఎక్కువ పాండిత్యం ఉన్న వాడు వస్తాడని భయపడతాం. అందంగా ఉంటే ఈ అందం దెబ్బతింటుందేమోనని భయపడతాం. ఆ గర్వాన్ని జయించాలంటే పార్వతీపరమేశ్వరులిద్దరినీ మనం ఆశ్రయించాలి. నారదుడు మొదలుకుని ముఖ్యమైన మునులందరూ నిరంతరం భగవంతుని ధ్యానంలో గడిపారు. వారి మనః పద్మాలలో శివుడు తుమ్మెదలా విహరిస్తున్నాడు. మనమూ అలా నిరంతరం భగవంతుని ధ్యానంలో గడుపుదాం. మనస్సులో భక్తి తప్ప మరేమీ ఉండకూడదు. 'అంతా నువ్వే!' అని భగవంతుణ్ణి వేడుకోవాలి. దేశం బాగుపడటానికి, జీవితం బాగుపడటానికి ఆధ్యాత్మికతను మించిన మార్గం లేదు. శంకరాచార్యుల నుంచి వివేకానందుల వరకు ఇదే ఆచరించి చూపారు. కావాలను కుంటేనే సమస్యలు వచ్చి పడతాయి. అందువల్ల తాహతుకు మంచి కోరికలను కోరుకుంటే సమస్యలు చుట్టుముడతాయి.

# దివంగత అధ్యక్షుడు జిమ్మీకార్టర్‌పై ప్రేలాపన

## జో బైడెన్ చెత్త అధ్యక్షుడని గుర్తించాడని వ్యాఖ్య



**వాషింగ్టన్, ఏప్రిల్ 18:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మాజీ అధ్యక్షుడి మరణంపై అనుచితంగా మాట్లాడారు. అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ పరిపాలన గురించి మాట్లాడుతూ ఇటీ–వల మరణించిన మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మరణంపై ట్రంప్ అవహేళనగా మాట్లాడారు. జో బైడెన్ తన కంటే 'చెత్త' అధ్యక్షుడు అని తెలుసుకుని జిమ్మీ కార్టర్ సంతోషంగా కన్నుమూశారని వ్యాఖ్యానించారు. గురువారం ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీతో కలిసి ఓవల్ ఆఫీసులో విలేకర్లతో మాట్లాడుతూ ట్రంప్ ఈ అనుచిత వ్యాఖ్యలు చేశారు. జో బైడెన్ పరిపాలన చాలా భయంకరమైందన్నారు. ఎన్నికల్లో ప్రజలను మోసం చేయడంలో సమ–ర్థులని వ్యాఖ్యానించారు. ఆ అసమర్థులు ప్రజలకు ఏమీ చేయలేకపోయారని ధ్వజమెత్తారు. అమెరికా చరిత్రలోనే బైడెన్‌ది చెత్త పరిపాలన అంటూ మండిపడ్డారు. జిమ్మీ కార్టర్ కంటే బైడెన్ అధ్వానంగా పరిపాలించారని.. ఈ విషయం తెలుసుకుని కార్టర్ సంతోషంగా కన్నుమూశారని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా 39వ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ బాధ్యతలు నిర్వర్తించారు. గతేడాది డిసెంబరు 29న ఆయన మరణించారు. జనవరిలో జరిగిన అంత్యక్రియలకు ట్రంప్‌తో సహా పలువురు మాజీ అధ్యక్షుల దంపతులు హాజరయ్యారు.

# వారిద్దరే చరిత్ర సృష్టించిన నాయకులు

## మహారాణాప్రతాప్ సింహ విగ్రహావిష్కరణలో రాజ్‌నాథ్

**ఛత్రపతి శంభాజీనగర్,ఏప్రిల్ 18 :** మేవాడ్‌ని పాలించిన మహారాణా ప్రతాప్, ఛత్రపతి శివాజీ మహారాజ్.. ఇద్దరూ నిజమైన జాతీయ హీరోలని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు. అంతేగానీ, మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు కాదన్నారు. మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో ఏర్పాటు– చేసిన మహారాణాప్రతాప్ విగ్రహాన్ని సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు– చేసిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ధైర్యం, దేశభక్తికి మహారాణా ప్రతాప్ ప్రతిరూపమన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ గెరిల్లా యుద్ధ వ్యూహాలకు మహారాణా ప్రతాప్ నుంచే ప్రేరణ పొందారని తెలిపారు. భారత స్వాతంత్ర్యానంతరం కొందరు వామపక్ష చరిత్రకారులు రాణా ప్రతాప్, శివాజీ మహారాజ్‌కు తగినంత గుర్తింపు ఇవ్వలేదని రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. ఔరంగజేబును మాత్రం ప్రశంసించారని పేర్కొన్నారు. ఔరంగజేబును హీరోగా భావించేవారు అతడి క్రూరత్వం, ఛాందసవాదంపై పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రాసిన పుస్తకం చదివాలని ఈ సందర్భంగా సూచించారు. మహారాణా ప్రతాప్ తన ఆత్మగౌరవం కోసం తన జీవితాన్నే త్యాగం చేశారని కొనియాడారు. అక్బర్ ఆధిపత్యాన్ని సవాల్ చేశారని.. అన్నివర్గాల ప్రజలను ఏకం చేసి తన ధైర్యసాహసాలకు మారుపేరుగా నిలిచారన్నారు. ఆదివాసీలు, ముస్లింలు ఆయన సైన్యంలో భాగంగా ఉండేవారని.. హకీం ఖాన్ సూరి మొఘలులతో జరిగిన హల్దిఘాటీ– యుద్ధంలో తన జీవితాన్నే త్యాగం చేశారన్నారు. ముస్లిం యువకులు శివాజీ మహారాజ్‌కు బాడీగార్డుగా ఉండేవారన్నారు.

# రేవంత్ సర్కార్ ఉంటుందో ..ఊడుతుందో!

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యాఖ్యలు



**వరంగల్, ఏప్రిల్ 18 :** అబద్ధాల పునాదులపై నిర్మితమైన రేవంత్‌రెడ్డి సర్కార్ ఏ క్షణాన ఏం జరుగుతుందోనన్న భయాందోళన నడుమ ఊగిసలాడుతున్నదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎద్దేవా చేశారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అసత్యపు హామీలు, ఆరు గ్యారెంటీ–లంటూ ప్రజలను నమ్మించి ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ సర్కార్ 16 నెలలుగా రాష్ట్రంలోని అన్ని వర్గాలతో ఛీత్కరింపులకు గురవుతున్నదని ఆరోపించారు. మంత్రివర్గ విస్తరణ తర్వాత రాష్ట్రంలో ముఖ్యమంత్రి మారుడో... ప్రభుత్వం కూలుడో తప్పక జరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని నాలుగున్నర కోట్ల సబ్బండ వర్గాల ప్రజల ఆకాంక్షకు మేరకు పురుడుపోసుకున్న గులాబీజెండా, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని తెలిపారు. పార్టీ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 27న హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి గులాబీ శ్రేణులు, కేసీఆర్ అభిమానులు, తెలంగాణవాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. రేవంత్‌రెడ్డి సర్కార్ అనతి కాలంలోనే ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని, రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు పెడితే అబాసుపాలవుతామన్న భావనతోనే ప్రభుత్వం సాహసం చేయడంలేదని మండిపడ్డారు. ఉద్యమ రథసారథి కేసీఆర్ తలపెట్టిన రజతోత్సవ సభలో ఏం అద్భుతాలు జరుగుతాయో.., గులాబీ బాస్ ఏం ప్రసంగిస్తాడోనని ప్రపంచమంతా ఎల్కతుర్తి సభ వైపే ఉరకలేత్తే ఉత్సాహంతో ఎదురు చూస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పలువురు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి ఏం చేశారో కిషన్ రెడ్డి చెప్పాలి

## ఊకదంపుడు ఉపన్యాసాలు మానాలి

## పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం



**హైదరాబాద్, ఏప్రిల్ 18:** తెలంగాణలో బీజేపీ,బీఆర్ఎస్ నాటకాలాడుతన్నాయని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ తో కలిసి కిషన్ రెడ్డి లాలూచీ నాటకాలాడుతున్నారని మండిపడ్డారు. పొద్దున లేస్తే కులాలు ,మతాలు పంచాయతీ పెట్టేప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి కాదు కిస్మత్ రెడ్డి. కష్టం లేకుండా గెలుస్తున్నారని అన్నారు. మీడియాతో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. పొద్దున లేస్తే కిషన్ రెడ్డి ముస్లిమ్ జపం చేస్తడు. అక్బరుద్దిన్ ఒవైసీ మీదనే కిషన్ రెడ్డి రాజకీయం చేస్తడు. పోయిన జన్మలో ఒవైసీ, కిషన్ రెడ్డి బ్రదర్స్ అయి ఉంటారని అన్నారు. చెప్పుతో ఎవరిని కొడతారు కిషన్ రెడ్డి. నువ్ మగాడివి అయితే 10 ఏండ్లలో నీ నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చకు రా అంటూ సవాల్ చేశారు. దిగజారుడు భాష రాజకీయాల్లో మంచిది కాదు. 8 మంది ఎంపీలు ఎమ్మెల్యేలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండీ రాష్ట్రానికి ఏం తెచ్చారని నిలదీసారు.. కిషన్ రెడ్డికి మతం తప్ప అభివృద్ధిపై దృష్టి లేదు. రాష్ట్ర అభివృద్ధిపై కిషన్ రెడ్డి, సంజయ్.. ఎంపీలతో ఏనాడైనా మాట్లాడారా.పనికిరాని వాళ్లు ఏఐ పోస్టులు పెడితే కిషన్ రెడ్డి వాటిని కాపీ కొడతాడు. బండి సంజయ్ ఎపుడు ఏం మాట్లాడుతాడో ఆయనకే తెలియదు. సన్నబియ్యం కేంద్రానివి అంటడు. మరి బీజేపీపాలిత రాష్ట్రాల్లో ఎందుకివ్వట్లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గ్రూప్-1 తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు



**హైదరాబాద్, ఏప్రిల్ 18:** గ్రూప్–1 పరీక్షల విషయంలో హైకోర్టు తీర్పు టీజీపీఎస్సీకి చెంపపెట్టు– అని భారాస నేత రాకేశ్‌రెడ్డి అన్నారు. అవతకవలపై విచారణ జరపాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. ఇప్పుడు హైకోర్టు ఆదేశాలతో ధర్మానిదే అంతిమ విజయమని స్పష్టమైందన్నారు. పోరాడిన అభ్యర్థులది విజయం, అండగా నిలిచిన భారాసది నైతిక విజయం. పరీక్షల్లో 10 మంది అభ్యర్థులు ఎలా పెరిగారు. ఇది కూడా సైబర్ నేరమా? పక్కాగా ఒక ప్యాటర్న్ ప్రకారం మార్కులు వేసినట్లు కనిపిస్తోంది. గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలో 21 ఉల్లంఘనలు జరిగాయి. దీనిపై న్యాయవిచారణ లేదా సీబీఐ విచారణ జరపాలని ఏనుగుల రాకేశ్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# జగదీప్ ధన్‌ఖడ్ వ్యాఖ్యలు అభ్యంతరకరం

## సుప్రీం తీర్పులపై కపిల్ సిబల్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 :** సుప్రీంకోర్టు అథారిటీని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ప్రశ్నించడంపై కపిల్ సిబల్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ధన్‌ఖడ్ నుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం తనను విచారానికి, దిగ్భ్రాంతితికి గురిచేసిందని అన్నారు. తమిళనాడు బిల్లులను క్లియర్ చేస్తూ సుప్రీంకోర్టు ఇటీవల కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లులు క్లియర్ చేయాలని పేర్కొంది. అయితే సుప్రీం వ్యాఖ్యలను ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ప్రశ్నించడం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై సీనియర్ న్యాయవాది, రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ తాజాగా కౌంటర్ ఇచ్చారు. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రాష్ట్రపతిని ఆదేశించే విధంగా న్యాయ వ్యవస్థ వ్యహరించడాన్ని జగ్‌దీప్ ధన్‌ఖడ్ వ్యతిరేకించారు. రాజ్యాంగంలోని 142వ అధికరణ ద్వారా సుప్రీంకోర్టుకు ప్రత్యేక అధికారాలు వర్తిస్తాయని, అయితే ఆ అధికరణ ప్రజాస్వామ్య వ్యవస్థలపై న్యూక్లియర్ మిజైల్స్ తరహాలో వాడుతున్నారని ఆరోపించారు. డెడ్‌లైన్ ప్రకారం పనిచేయాలని రాష్ట్రపతిని ఆదేశించడం సరికాదన్నారు. జడ్జీలే శాసనసభ వ్యవహారాలు చూస్తున్నట్టు–, ఎగ్జిక్యూటివ్ ఆదేశాలు అమలు చేస్తుటు–÷–న్ట, సూపర్ పార్లమెంటు–ను నడిపిస్తున్నట్టు– ఉందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 145(3) ప్రకారం మాత్రమే రాజ్యాంగాన్ని ప్రశ్నించే హక్కు ఉంటు–ందని, ఇందుకు ఐదు, అంతకుమించి ఎక్కువ మంది జడ్జీలతో ధర్మాసనం ఏర్పాటు– చేయాలని అన్నారు.

# సొంతగడ్డపై బెంగళూరు మళ్లీ బోల్తా..



## పంజాబ్‌ను గెలిపించిన నేహాల్

సొంతగడ్డపై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మళ్లీ బోల్తా పడింది. వరుసగా మూడో పరాజయాన్ని చవిచూసింది. పంజాబ్ కింగ్స్ చేతిలో చిత్తయ్యింది. ఈ మ్యాచ్‌కు ముందు గుజరాత్, ఢిల్లీ చేతుల్లో ఓడింది. బెంగళూరు వేదికగా శనివారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌కు వర్షం తీవ్ర అంతరాయం కలిగించింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు నుంచే స్టేడియంలో భారీ వర్షం కురిసింది. దీంతో మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభమైంది. 7 గంటలకు పడాల్సిన టాస్ వర్షం కారణంగా 9:45 గంటలకు పడింది. దీంతో రెండు ఇన్నింగ్స్‌లను 14 ఓవర్లకు కుదించి మ్యాచ్‌ను నిర్వహించారు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన బెంగళూరు 14 ఓవర్లలో 95/9 స్కోరు చేసింది. టిమ్ డేవిడ్(50 నాటౌట్) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఇక, 96 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ 12.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. నేహాల్ వధేరా(33 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడి బెంగళూరు విజయంలో కీలక పాత్ర పోషించాడు.

**ఆ ఓవర్‌లో మలుపు**

96 పరుగుల లక్ష్యం చిన్నదే అయినా ఛేదన పంజాబ్‌కు మరి సులభంగా లేదు. లక్ష్యాన్ని ఛేదించడానికి కాస్త శ్రమించాల్సి వచ్చింది. ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య(16), ప్రభ్‌సిమ్రాన్(13) ఇన్నింగ్స్‌ను ధాటిగానే ఆరంభించినా త్వరగానే అవుటయ్యారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(7), జోష్ ఇంగ్లిస్(14) కూడా ఆకట్టుకోలేదు. దీంతో స్వల్ప వ్యవధిలోనే 4 వికెట్లు కోల్పోవడంతో పంజాబ్‌పై ఒత్తిడి పెరిగింది. 36 బంతుల్లో 43 రన్స్‌తో సమీకరణం ఆసక్తికరంగా మారింది. ఈ సమయంలో నేహాల్ వధేరా మ్యాచ్‌ను పంజాబ్ వైపు తిప్పాడు. స్పిన్నర్ సూయశ్ శర్మను లక్ష్యంగా చేసుకుని పరుగులు పిండుకున్నాడు. 9వ ఓవర్‌లో వరుసగా 4, 4 దంచిన అతను.. అతనే వేసిన 11వ ఓవర్‌లో 6, 4, 4 బాదాడు. ఆ ఓవర్‌లో 15 రన్స్ రావడంతో మ్యాచ్ ఆర్సీబీకి దూరమైంది. తర్వాతి ఓవర్‌లో శశాంక్ సింగ్(1)ను భువనేశ్వర్ అవుట్ చేయగా.. ఆ ఓవర్‌లో నేహాల్ సిక్స్, ఫోర్ దంచి విజయాన్ని తేలిక చేశాడు. ఇక, పంజాబ్ విజయానికి 4 రన్స్ కావాల్సి ఉండగా 13వ ఓవర్‌లో తొలి బంతిని స్టోయినిస్(7 నాటౌట్) సిక్సర్ కొట్టి విజయాన్ని లాంఛనం చేశాడు.

**ఆఖర్లో టిమ్ డేవిడ్ మెరుపులు**

అంతకుముందు బెంగళూరు ఇన్నింగ్స్‌లో టిమ్ డేవిడ్ మినహా ఏ ఒక్కరూ క్రీజులో నిలవలేదు. డేవిడ్ మెరుపులతోనే ఆర్సీబీ 95 పరుగులు చేయగలిగింది. లేదంటే ఒక దశలో 50 పరుగుల్లోపే ఆలౌటయ్యేలా కనిపించింది. పంజాబ్ బౌలర్లు సమిష్టిగా రాణించడంతో బెంగళూరు ఆరంభం నుంచే తడబడింది. ఆరంభంలోనే అర్ష్‌దీప్ సింగ్ భారీ దెబ్బకొట్టాడు. తొలి ఓవర్‌లో సాల్ట్(4)ను.. మరో ఓవర్‌లో కోహ్లీ(1)ని పెవిలియన్ పంపాడు. లివింగ్‌స్టోన్(4), జితేశ్(2), కృనాల్ పాండ్యా(1) కూడా తేలిపోవడంతో 33 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి ఆర్సీబీ పీకల్లోతు కష్టాల్లో పడింది. కెప్టెన్ రజత్ పటిదార్(23) కాసేపు క్రీజులో నిలిచినా అతనికి చాహల్ చెక్ పెట్టాడు. కష్టాల్లో పడిన జట్టును టిమ్ డేవిడ్ మెరుపు ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. 7వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన అతను మిగతా వారిలా ఒత్తిడికి చిత్తవ్వలేదు. చివరి ఓవర్లలో రెచ్చిపోయాడు. ఆఖరి ఓవర్‌లో ఏకంగా 21 రన్స్ పిండుకున్నాడు. 26 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 50 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్, చాహల్, హర్‌ప్రీత్ బ్రార్ చెరో రెండు వికెట్లతో రాణించి ఆర్సీబీని 100లోపే పరిమితం చేశారు.



# ఐపీఎల్ గ్రౌండ్‌లో 'కెమెరా డాగ్'


ఈసారి ఐపీఎల్‌మాచ్‌ల్లో విభిన్నమైన, ఆసక్తికరమైన విషయం కనిపించింది. మ్యాచ్ సమయంలో మైదానంలో ఉన్న ఆటగాళ్లే కాదు, ఒక అందమైన రోబోటిక్ కుక్క కూడా క్రికెట్ ప్రేమికుల దృష్టిని ఆకర్షిస్తోంది. అది సాధారణ శునకం కాదు, సాంకేతికత, కెమెరాతో కూడిన ప్రత్యేకమైన రోబోటిక్ డాగ్. ఈ రోబోటిక్ డాగ్ పరిగెత్తగలదు, దూకగలదు, దాని పాదాలతో హార్ట్ ఎమోజీ ని కూడా సృష్టించగలదు. రోబోటిక్ కెమెరా డాగ్‌కు సంబంధించిన వీడియోను ట్విట్టర్‌లో షేర్ చేశారు. ఈ వీడియోలో, ప్రముఖ కామెంటేటర్ డానీ మోరిసన్ ఈ కొత్త కెమెరా కుక్కను పరిచయం చేశారు. అక్కడ ఉన్న వాళ్లు కెమెరా కుక్కతో కలిసి సరదాగా గడిపారు, దానితో పాటు పరుగెత్తారు. ఆ కుక్క తన పాదాలతో 'హార్ట్ ఎమోజి'ని సృష్టించగలదని కూడా ప్రూవ్ చేశారు. ఈ రోబోట్ శునకానికి గోధుమ రంగు చర్మం లాంటి పూతను అతికించారు. దాని ముఖం స్థానంలో ఒక కెమెరాను ఫిక్స్ చేశారు. గోప్రో లాంటి యాక్షన్ కెమెరా లాగా ఈ కెమెరా పని చేస్తుంది. ఐపీఎల్ మ్యాచ్ జరుగుతున్నప్పుడు మైదానంలోని అన్ని మూలలకు తిరుగుతూ, 'పెట్ విజన్' అందించడం దీని పని. అంటే, ప్రేక్షకులు ఇప్పటి వరకు చూడని కోణాల నుంచి మ్యాచ్‌ను చూపిస్తుంది. ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ మధ్య మ్యాచ్‌కు ముందు, ఆటగాళ్ల సమీపంలోకి ఈ కుక్క వెళ్లింది. దీనిని చూసి చూసిన తర్వాత ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా సంతోషంగా కనిపించగా, ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాడు అక్షర్ పటేల్ కాస్త అయోమయానికి గురయ్యాడు. ఈ రోబో కుక్క అకస్మాత్తుగా తన వెనుక కాళ్ళపై నిలబడినప్పుడు MI బౌలర్ రీస్ టోప్లీ షాక్ అయ్యాడు. ఈ అద్భుతమైన రోబోటిక్ డాగ్ LSG & CSK మధ్య జరిగిన మ్యాచ్‌లో కూడా మైదానంలో కనిపించింది. ఇది మహేంద్ర సింగ్ ధోని వైపు వెళ్ళినప్పుడు, అతను సరదాగా దాన్ని ఎత్తి కింద పెట్టాడు. ఈ దృశ్యాన్ని చూసిన అభిమానులు విరగబడి నవ్వారు. ఈ కొత్త రోబో శునకానికి మంచి పేరు సూచించమని ఐపీఎల్ అభిమానులకు విజ్ఞప్తి చేసింది. దీంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. సోషల్ మీడియా ప్రజలు దీనికి నవ్వు తెప్పించే, అందమైన పేర్లను సూచిస్తున్నారు. ఈ రోబోటిక్ డాగ్ కేవలం వినోదం కోసం మాత్రమే కాదు, ఇది క్రీడా ప్రసార ప్రపంచంలో మరో పెద్ద మార్పు. కెమెరా, గ్రాఫిక్స్, బాల్ ట్రాకింగ్, వీడియో నాణ్యత మెరుగుపడుతున్న కొద్దీ క్రికెట్, ఇతర క్రీడలను చూసే విధానం మారుతోంది, ఆనందం రెట్టింపు అవుతోంది.



# చాహల్ నువ్వంటే చాలా ఇష్టం!

### పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా

**కోల్‌కతా:** ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ మంచి ప్రదర్శన చేస్తూ ముందుకెళ్తోంది. ఇటీవలే కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై అత్యంత స్వల్ప స్కోరును (112) కాపాడుకుని అదిరే విజయాన్ని సాధించింది. ఈ మ్యాచులో చాహల్ 4/28 దెబ్బకు కేకేఆర్ 95 పరుగులకే చాపచుట్టేసింది. దీంతో చాహల్ పై పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా ప్రశంసల వర్షం కురిపించింది. ఈ క్రమంలోనే 2009లో తామిద్దరు కలిసి దిగిన ఫొటోను కూడా షేర్ చేసింది. ప్రస్తుతం ఆ పిక్ వైరల్ గా మారింది. అలానే ఇప్పుడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో కలిసి పంజాబ్ మ్యాచ్ ఆడుతోన్న సందర్భంగా చాహల్ తో కలిసి చేసిన చిట్ చాట్ వీడియోను విడుదల చేసింది. ఈ వీడియో కూడా ఫ్యాన్స్ ను ఆకట్టుకుంటోంది."ఎలా మొదలైంది ఇప్పుడు ఎలా సాగుతోంది. అప్పట్లో 2009లో కింగ్స్ కప్ సందర్భంగా చాహల్ ను కలిశాను. అప్పుడు నేను క్రికెట్ కు కొత్త. అతనేమో అండర్ 19 క్రికెటర్. ఇన్నేళ్ల ప్రయాణంలో అతడు అద్భుతమైన క్రికెటర్ గా ఎదిగాడు. అతడి పోటీతత్వం నాకు నచ్చుతుంది. అందుకే అతడు నా జట్టులో ఉండాలని అనుకుంటాను. నేను చాహల్ కు బిగ్ ఫ్యాన్. ఎందుకంటే గత మ్యాచులోని అతడి ప్రదర్శనే ఇందుకు కారణం. ఎన్నో ఏళ్లుగా అతడు ఇలానే రాణిస్తున్నాడు." అని క్యాప్షన్ కూడా రాసుకొచ్చింది ప్రీతి జింటా.



# సన్‌రైజర్స్ బౌలర్లు విఫలం



**ముంబై:** బ్యాటర్లు భారీ స్కోర్ చేయకుండా విఫలమై తక్కువ లక్ష్యం విధించగా దానిని కాపాడడంలో సన్‌రైజర్స్ బౌలర్లు విఫలమై కీలకమైన మ్యాచ్‌ను చేజార్చుకున్నారు. వికెట్లు తీయడానికి బౌలర్లు తీవ్రంగా శ్రమించారు. సీనియర్ బౌలర్ మహ్మద్ షమీ ఒక్క వికెట్ తీయకపోవడం గమనార్హం. కెప్టెన్ పాట్ కమిన్స్ 3 వికెట్లు తీసి విజృంభించినా ఫలితం లేకపోయింది. ఈషాన్ మలింగ్ రెండు వికెట్లు తీయగా.. హర్షల్ పటేల్ 1 వికెట్ పడగొట్టాడు. స్కోర్‌ను సమం చేసిన వేళ ఒక్క పరుగు కోసం ముంబై ఇండియన్స్ దాదాపు పది నిమిషాలు ఎదురుచూసింది. ఈషాన్ మలింగ్ వేసిన 17వ ఓవర్ అద్భుతంగా మారింది. ఆ ఓవర్‌లో రెండు వికెట్లు దక్కాయి. ఒక్క పరుగు తీసేందుకు హార్దిక్ పాండ్యా సిక్స్‌కు ప్రయత్నించగా అది ఇషాన్ కిషన్ చేతిలో పడింది. దీంతో పాండ్యా విన్నింగ్ షాట్ ఆడదామనే ఆశ తీరలేదు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్ నమన్ ఎల్బీడబ్ల్యూ కావడంతో ముంబై అభిమానులు షాక్‌కు గురయ్యారు. గెలుపు ముందర రెండు వికెట్లు ఏమిటని విస్తుపోయారు. ఒక్క పరుగు రాకపోవడమేమిటని పిచ్చిలేసిన తిలక్ వర్మ 18వ ఓవర్ తొలి బంతికే బ్యాట్‌ను ఉన్నఫళంగా తిప్పేసి వెనకకు పంపించాడు. దాంతో ఫోర్ లభించగా ముంబై ఇండియన్స్ ఎట్టకేలకు విజయం దక్కింది. కాగా గత మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసి అత్యధిక స్కోర్ ఛేజ్ చేసిన సన్‌రైజర్స్ మళ్లీ బోల్తా కొట్టింది. మరో సంచలన ప్రదర్శన ఉంటుందని యావత్ క్రికెట్ ప్రపంచం ఎదురుచూడగా ఆరెంజ్ ఆర్మీ పూర్తి నిరాశపర్చింది. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏమాత్రం పోరాటం చేయకుండా చేతులెత్తేశారు. బ్యాటింగ్‌లో బద్ధకం.. సత్తువ లేని బౌలింగ్‌తో ముంబై ఇండియన్స్ అద్భుత విజయం సాధించింది. వాంఖడే స్టేడియంలో జరిగిన పోరులో 4 వికెట్ల తేడాతో నెగ్గి సొంత గడ్డపై ముంబై మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్‌కు దిగింది. 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 162 పరుగులు చేసింది. టాపార్డర్లు బ్యాట్ ఝుళిపించడంలో పూర్తిగా విఫలమయ్యారు. పవర్ ప్లేలో రికార్డు స్కోర్ చేసిన బ్యాటర్లు తడబడ్డారు. గత మ్యాచ్ సెంచరీవీరుడు అభిషేక్ శర్మ అర్ధ సెంచరీ కూడా చేయలేకపోయాడు. 28 బంతుల్లో 40 పరుగులు చేసి ఔటవగా.. ట్రావిస్ హెడ్ 28 పరుగులకే పరిమితమవగా.. ఇషాన్ కిషన్ 2 పరుగులకే ఔటవడంతో ఆరెంజ్ ఆర్మీకి భారీ దెబ్బ తగిలింది. నితీశ్ కుమార్ రెడ్డి (19) భారీ స్కోర్ చేయలేకపోగా.. హెన్రిచ్ క్లాసెన్ 37 పరుగులతో పర్వాలేదనిపించాడు. యువ బ్యాటర్ అనికెట్ వర్మ చివర్లో మెరుపులతో 18 పరుగులు చేయగా.. పాట్ కమిన్స్ (8) ఆఖర్లో సిక్స్‌తో ఇన్నింగ్స్ పూర్తి చేశాడు. తమ సొంత గడ్డపై ముంబై బౌలర్లు అద్భుతమైన బౌలింగ్‌తో సన్‌రైజర్స్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. భారీ స్కోర్‌పై కన్నేసిన ఆరెంజ్ ఆర్మీని తక్కువ స్కోర్‌కు పరిమితం చేశారు. మొదటి బంతి నుంచి ఆఖరి బంతి వరకు పరుగుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిన ముంబై బౌలర్లు తమ వ్యూహంలో విజయం సాధించారు. విల్ జాక్స్ 2 వికెట్లతో సత్తా చాటగా.. సీనియర్ బౌలర్ బుమ్రాతోపాటు బౌల్ట్, కెప్టెన్ హార్దిక్ పాండ్యా తలా ఒక్కో వికెట్ తీశారు. తక్కువ స్కోర్ ఛేదించడానికి బరిలో దిగిన ముంబై ఇండియన్స్ సునాయమాసంగా మ్యాచ్‌ను చేజిక్కించుకుంది. 18.1 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 166 పరుగులు సాధించి మూడో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ప్రత్యర్థి బ్యాటర్ల మాదిరిగానే ముంబై బ్యాటర్లు కూడా పరుగులు తీసేందుకు కష్టపడ్డారు. ఏ బ్యాటర్ కూడా భారీ స్కోర్ చేయలేక తడబడి 6 వికెట్లు కోల్పోవాల్సి వచ్చింది. రియాన్ రికల్టన్ (31), రోహిత్ శర్మ (26), విల్ జాక్స్ (36), సూర్యకుమార్ యాదవ్ (26) తక్కువ స్కోర్ అయినా కూడా విజయంలో కీలక పాత్ర పోషించారు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా 21 పరుగులు చేయగా.. నమన్‌ధీర్ పరుగు చేయకుండానే వెనుదిరగా.. తిలక్ వర్మ 21 పరుగులు చేసి మ్యాచ్‌ను ముగించాడు.

# చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి డివాల్డ్ బ్రెవిస్

### గాయం కారణంగా టోర్నీకి దూరమైన గుర్జప్ నీత్



**చెన్నై:** చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులకు అదిరే న్యూస్. గాయం కారణంగా టోర్నీకి దూరమైన పేసర్ గుర్జప్‌నీత్ సింగ్‌కు రిప్లేస్‌మెంట్ ప్రకటించింది. అతడి స్థానాన్ని సౌతాఫ్రికా 21 ఏళ్ల యంగ్ బ్యాటర్ డివాల్డ్ బ్రెవిస్ భర్తీ చేయనున్నట్లు వెల్లడించింది. బ్రెవిస్‌ను చెన్నై రూ.2.2 కోట్ల ధరకు తీసుకుంది. దీంతో ప్రస్తుత సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు బ్రెవిస్ చెన్నై జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. 81 టీ20లు ఆడిన బ్రెవిస్ 1787 పరుగులు చేశాడు. ఇందులో 162 స్కోర్ అత్యధికం. ఇక 2022లో ఐపీఎల్‌లో అడుగుపెట్టిన బ్రెవిస్ మూడు సీజన్లలో ముంబయి ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్‌లో మొత్తం 10మ్యాచ్ ఆడిన ఈ యంగ్ డైనమిక్ 230 పరుగులు చేశాడు. టీ 20ల్లో దూకుడుగా ఆడడం బ్రెవిస్ స్పెషాలిటీ. క్రీజులో ఉన్నంతసేపు ధనాధన్ షాట్లతో అలరిస్తుంటాడు. దీంతో ఈ చిచ్చర పిడుగు బ్రెవిస్?కు 'బేబీ ఏబీడీ' అనే పేరు వచ్చింది. బ్రెవిస్ రాకతో చెన్నై జట్టు బ్యాటింగ్ బలం పెరగనుంది. అటు ఫ్యాన్స్ కూడా హ్యాపీగా ఫీలవుతున్నారు. ఇకపై ఆడనున్న మ్యాచ్‌ల్లో అద్భుతంగా రాణించాలని ఆశిస్తున్నారు. అయితే గతేడాది జరిగిన మెగా వేలంలో డివాల్డ్ బ్రెవిస్‌ను ఏ ఫ్రాంచైజీ కూడా కొనుగోలు చేయలేదు. దీంతో ఈ యంగ్ స్టర్ అన్‌సోల్డ్‌గా మిగిలిపోయాడు. తాజాగా గుర్జప్‌నీత్ సింగ్ గాయంతో దూరం కాగా, బ్రెవిస్‌కు మళ్లీ ఐపీఎల్ ఆడే ఛాన్స్ దక్కింది. అయితే రిప్లేస్‌మెంట్‌లో బ్రెవిస్‌ను తీసుకోవాలన్నది ధోనీ ఆలోచన అని తెలుస్తోంది! కాగా, చెన్నై తమ తదుపరి మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్‌ను ఢీ కొట్టనుంది. ఆదివారం (ఏప్రిల్ 20) వాంఖడే స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ప్రస్తుత ఐపీఎల్?లో చెన్నై పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. ఇప్పటివరకు 7 మ్యాచ్‌లు ఆడగా, అందులో సీఎస్కే రెండే విజయాలు నమోదు చేసింది. ఫలితంగా 4 పాయింట్లతో పట్టికలో అట్టడుగు (10వ స్థానం)లో ఉంది. ఈ సీజన్‌లో చెన్నై ఇప్పటికే సగం మ్యాచ్‌లు ఆడేసింది. ఇక ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే ఇకపై ఆడనున్న ఏడు మ్యాచ్‌ల్లో కనీసం ఆరింట్లో నెగ్గాల్సిందే!





# బద్రీ..రీ రిలీజ్‌కు సన్నాహాలు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కెరీర్ తొలినాళ్లలో వచ్చిన సినిమా బద్రి. బ్యాక్ టు బ్యాక్ హిట్స్ కొడుతున్న టైమ్ లో పూరి జగన్నాథ్ ని దర్శకునిగా పరిచయం చేస్తూ చేసిన సినిమా బద్రి. 2000లో విడుదలైన ఈ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది. మరి ముఖ్యంగా పవర్ స్టార్ చెప్పిన 'నువ్వు నంద అయితే నేను బద్రి బద్రీనాథ్ అయితే ఏంటి అన్నటువంటి డైలాగ్స్ యూత్ లో మంచి క్రేజ్ ను తీసుకువచాయి. పవర్ స్టార్ బెస్ట్ సినిమాలో బద్రికి స్పెషల్ ప్లేస్ ఉంటుంది. కాగా ఇప్పుడు మరోసారి బద్రి తన మాస్ మ్యానరిజం చూపించేందుకు రెడీ అవుతున్నాడు. టాలీవుడ్ లో ఇటీవల రీరిలీజ్ ట్రెండ్ జోరుగా సాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బద్రి కూడా రిరిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. వాస్తవానికి ఈ సినిమా ఎప్పుడో రీరిలీజ్ కావాల్సి ఉంది కానీ అనుకోని కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. కానీ ఈ ఏడాది పవన్ బర్త్ డే కానుకగా అనగా సెప్టెంబర్ 2కి రిరిలీజ్ చేసే ప్లానింగ్స్ లో ఉన్నట్టుగా తెలుస్తుంది. ప్రస్తుతం ప్రింట్ పనులు జరుగుతున్నాయని సమాచారం. మంచి క్వాలిటీతో, పర్ఫెక్ట్ ఆడియో క్వాలిటీతో ఈ సినిమాను రిలీజ్ తీసుకురానున్నారని టాక్.

# విజయవాడలో కీర్తి సురేశ్ సందడి

విజయవాడలో టాలీవుడ్ మహానటి కీర్తి సురేశ్ సందడి చేశారు. నగరంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు వచ్చారు. ఈ సందర్భంగా కీర్తి సురేశ్‌ను చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నటితో సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. నేను శైలజా' అనే మూవీతో తెలుగు ప్రేక్షకులని పలకరించింది కీర్తి సురేశ్. ఆ తర్వాత 'మహానటి'తో ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఈ సినిమాతో జాతీయ ఉత్తమనటిగా అవతరించింది. ఆ తర్వాత తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో వరుస పెట్టి సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం కీర్తి ఓ క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కీర్తి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్‌లో బాలీవుడ్ నటి రాధికా ఆప్టే కీలక పాత్రలో నటించబోతుంది.








# కన్నప్ప అద్భుతంగా ఉంటుంది

## నటుడు మంచు మనోజ్ వెల్లడి

మంచు విష్ణు కీలక పాత్రలో ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కన్నప్ప' ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్ర ప్రచారంలో భాగంగా మంచు విష్ణు పలు విషయాలపై మాట్లాడారు. ముఖ్యంగా దక్షిణాది చిత్రాలను హిందీ ప్రేక్షకులకు మరింత చేరువ చేయాలన్నారు. అన్ని వర్గాలు, భాషల వారు చూసేలా మనం సినిమా తీస్తున్నప్పుడు హిందీ ప్రేక్షకుల వద్దకు కూడా వెళ్లి మన సినిమాను ప్రచారం చేసుకోవాలని అన్నారు.అందుకే 'కన్నప్ప' నా గత చిత్రాల మార్కెట్‌కన్నా మించిపోవడమే కాదు, భారీ బడ్జెట్‌తో రూపొందించాం. ఈ సినిమాను ఎక్కువ మంది ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లాలన్నది మా ఆలోచన. మా 'కన్నప్ప' ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుంది. ఎన్నో అద్భుతమైన కథలు ఇంకా ఉన్నాయి. అవి కార్యరూపం దాల్చే విషయమై బాలీవుడ్ స్టార్స్‌తో ఇప్పటికే చర్చలు కొనసాగిస్తున్నాం అని మంచు విష్ణు అన్నారు. ప్రజలెప్పుడూ వీళ్లు దక్షిణాది, వాళ్లు ఉత్తరాది నటులు అని చూడరు. అందరూ మన నటులే అనుకుంటారు. దర్శక-నిర్మాతలు మూలాలకు వెళ్లి కథా రచనపై దృష్టిపెట్టాలి. అప్పుడే అందులోని భావోద్వేగాలను కథలోకి తీసుకురాగలరు. ప్రస్తుతం దక్షిణాది చిత్రాలు ఇదే పంథాను అనుసరిస్తున్నాయి. అదే సమయంలో విజయాల రేటు మాత్రం అన్ని ఇండస్ట్రీల్లోనూ ఒకేలా ఉంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ ఇండస్ట్రీలను బాలీవుడ్‌కు వ్యతిరేకంగా చూపించడం సరైనది కాదని నా అభిప్రాయం అని అన్నారు.



## పూజా హెగ్డే.. క్లాసిక్ లుక్కులో కనువిందు చేసేలా..

సౌత్ నార్త్ అని తేడా లేకుండా ఈమధ్య బాగా బిజీ అవుతున్న నటి పూజా హెగ్డే మళ్లీ తన అందంతో అభిమానులను విశ్వరూపం చూపిస్తోంది. ఇటీవల ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన కొన్ని ఫోటోలు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. హల్కా పచ్చ రంగు లెహంగాలో పూజా కనిపించిన ఈ స్టిల్స్ కు లక్షల్లో లైకులు వచ్చాయి. ఫోటోలో ఆమె ఫోజులు, నేచురల్ లైటింగ్ కలిసిపోవడంతో అదిరిపోయే విజువల్స్ వచ్చాయి. ఫోటోలలో పూజా రిట్రో స్టైల్ లోని పల్లెటూరి అమ్మాయిలా కనిపిస్తోంది. చేతికి ఎర్రచూడీలు, మెడలో సంప్రదాయ నగలు, జుట్టును విడదీసి వేసుకోవడం.. ఇవన్నీ చూస్తుంటే ఆమెలోని లుక్స్ ఎప్పటికప్పుడు కొత్తగా హైలెట్ అవుతాయని చెప్పవచ్చు. సింపుల్ గాను, ఎలిగెంట్ గాను ఉండే ఆ లుక్ సోషల్ మీడియాలో మంచి ట్రెండ్ సెట్ చేస్తోంది. పూజా కెరీర్ విషయానికి వస్తే, ఆమె "ఒక లైలా కోసం" సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. తర్వాత దువ్వాడ జగన్నాధం, అరవింద సమేత, అల.. వైకుంఠపురములోరాధే శ్యామ్, మహర్షి, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ వంటి చిత్రాలతో స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుంది. బాలీవుడ్‌లోనూ పూజా "హౌస్‌ఫుల్ 4", "రాధే శ్యామ్", "సర్కస్" వంటి చిత్రాల్లో కనిపించి అక్కడి మార్కెట్లో తనకంటూ ఓ స్థానం ఏర్పరచుకుంది.

## గుడి కావాలంటున్న ఊర్వశి

వెండితెరపై హీట్ పుట్టించే ఊర్వశి రౌలేతా... ఆఫ్ స్క్రీన్ లో తన నోటి దురదతో వివాదాలు కోరి తెచ్చుకుంటుంది. మొన్నామధ్య తాను నటించిన సినిమా వందకోట్లు రాబట్టింది, కియార నటించిన సినిమా ఫ్లాప్ అయిందని కామెంట్స్ చేసింది. రోజు రోజుకి ఈ బ్యూటీకి పైత్యం పెరిగిపోతుందనే చెప్పాలి. తాజాగా మరోసారి అతిగా అనిపించే కామెంట్స్ చేసింది ఊర్వశి. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూ లో మాట్లాడుతూ' నార్త్ ఇండియాలో నా పేరు మీద ఒక గుడి ఉంది. బద్రీనాథ్ టెంపుల్ పక్కన ఉన్నఊర్వశి టెంపుల్ నా కోసం కట్టారు. అలాగే టాలీవుడ్ లో చిరు సీనియాతో ఎంట్రీ ఇచ్చి బ్యాక్ టు బ్యాక్ స్టార్ హీరోల సినిమాలతో నాకు ఫ్యాన్స్ వచ్చారు. నార్త్ లో లాగే నాకు సౌత్ లో కూడా నా ఫ్యాన్స్ గుడికట్టాలని కోరుతున్నాను' అని చెప్తోంది. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పైత్యం ఎక్కవైతే ఇంతే ఇలానే మాట్లాడుతారని బాలీవుడ్ బ్యూటీపై నెటిజన్స్ ట్రోలింగ్ చేస్తున్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463